ఆంధ్రపత్రిక

317384

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 20 THURSDAY 21st APRIL 1949 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

కామన్వెల్త్ భవిష్యత్ స్వరూపం హెచ్చుగా ఇండియా వైఖరి పైనే ఆధారపడి ఉంది

ప్రజల ప్రేమ సౌజన్యాలే నాకు సర్వదా రక్ష

బొంబైనుండి బయలుదేరుతూ ప్రధాని నెహ్రూ ప్రత్యేక సందేశం

బొంబాయి, ఏప్రిల్ 19: "నేను యెల్లప్పుడూ నా ప్రజల సద్భావాన్ని, ప్రేమనీ సహకారాన్నీ ఆశించుచునేయుంటిని. అవి సదా నాకు లభ్యమగుచునే ఉన్నవి. నేను నా జీవితంలో ఏమైనా సాధించితే అది కేవలం యీ ప్రేమ, సద్భావాల వల్లనే. మన వర్తమాన, భవిష్యత్తులకు వర్తించెడి ముఖ్యసమస్యలనుగురించి చర్చించుటకు లండన్ వెళ్ళుచున్న యీ సమయాన, నా ప్రజల సద్భావాను రాగములు నాకిప్పు డత్యంత అవసరమై ఉన్నవి." అని భారత ప్రధాని పండిట్ నెహ్రూ కామన్వెల్తు సభలో పాల్గొనుటకు విమానమెక్కి పోవటానికి కొన్ని గంటలముందు పత్రికా ప్రతినిధులు అర్థించగా ప్రజలకు యీ సందేశ మిచ్చారు.

భారత విదేశాంగ విధానాన్ని వివరిస్తూ "పరస్పర విరోధంతో ఉన్న అగ్రరాజ్య కూటములలో వేటితోను చేతులు కలుపమని పదేపదే చెప్పినాము. ఇది కేవలం తాటస్థ్య విధానమే గాక వివిధ దేశాలమధ్య మైత్రి, శాంతి, వృద్ధిపొందించుటకు మనం చేయుచున్న ప్రత్యక్ష ప్రయత్నము." అని నెహ్రూ చెప్పారు.

సందేశము

పండిట్ నెహ్రూ బొంబాయినుండి విమానంమీద నేటిరాత్రి లండనుకు బయలుదేరివెళ్ళినారు. యీ ప్రయాణసందర్భములో భారతప్రజలకు ఈ క్రిందిరీతిగా తమ సందేశము నొసంగిరి.

నేను ఏ పనిమీద పోవుచున్నానో అందు విషయమై నాకు యివ్వబడిన ఉత్తర్వులను అనుసరించి నేను ప్రవర్తించెదను. మనలను ఉద్బోధించిన ఉత్కృష్టాశయములను శిరసావహించెదను. కామనువెల్తు రాజ్యాలతో భారతదేశముయొక్క సంబంధబాంధవ్యం ఎట్లుండవలెననువిషయమై చర్చింపబడును. ఈ విషయమై ఇండియా పార్లమెంటులోను కాంగ్రెసు మహాసభలోను, ఇతర ప్రదేశములలోను నిష్కపటముగా చర్చించియుంటిని. మనకుగల నికరమైన స్థాయి ఎట్టిదో చెప్పియుంటిని. అగ్రరాజ్యాలు వేర్వేరు కూటములుగా విడిపోయి పరస్పర విరోధి వర్గములుగా ఏర్పడుచుండినప్పుడు అటువంటి వర్గములలో ఏ వర్గముతోనైనను భారతదేశము చేరజాలదు. మనము కేవలము తటస్థంగా ఉండవలెననే సంకల్పములో అవలంబించిన పద్ధతికాదిది. ప్రపంచశాంతి సంస్థాపనకును వివిధ రాజ్య స్నేహాభివృద్ధికిని మనము యీ విధముగా తోడ్పడగలమనెడి ఆశతో అంతర్జాతీయ సమస్యలను పరిష్కరింపదలంచియే ఈ పద్ధతిని అవలంబించుచున్నాము. భారతదేశము లోకానికి అక్కరకు రాగలదనియే నా నమ్మకము. భారతదేశాభ్యుదయానికి ఆసియాఖండాభ్యుదయానికి మాత్రమే గాక లోక కల్యాణముకొరకును కొంత కృషి చేయగలను. ఇట్టి సద్బుద్ధితోనే మన విదేశాంగవ్యవహారములను పరిశీలించుచుంటిని. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు నెహ్రూ ఇట్లు చెప్పెను.

భారతదేశ ప్రజల సహకార సద్భావములను నేను సదా కాంక్షించుచునే యుంటిని. అవి నాకు కొరతలేకుండా లభించుచునే యున్నవి. మన వర్తమాన భవిష్యత్తులకు వర్తించెడి ముఖ్య సమస్యలను చర్చించుటకై నేను విదేశానికి [illegible] పోవుచున్న యీ సమయమున నా దేశీయుల సద్భావాను రాగములు నాకిప్పుడు అత్యంత అవసరమై యున్నవి. నా జీవితములో నేనేపనినైనను సాధింపగలిగిన యెడల నా దేశీయుల సద్భావానురాగములు నాయెడల ఉండుటవల్లనే సాధింపగలిగితిని. [illegible] భారతదేశ చరిత్రలోకెల్ల అత్యంత [illegible] గాను ఈ నెల [illegible] మనమే.

(3-వ పేజీ చూడుడు)

ఫిలిముల ప్రదర్శన: బ్రిటిష్ ఉత్తర్వు!

అమెరికా ఆక్షేపణ

లండన్, ఏప్రిల్ 19: బ్రిటనులో మొట్టమొదటిసారిగా ప్రదర్శించబడే ఫిలిములలో 100 కి 40 ఫిల్ములు బ్రిటనులో తయారయినవిగా వుండాలని ఈమధ్య బ్రిటిష్ ప్రభుత్వం ఉత్తరువు చేసినది. విదేశ ఫిల్ములు తెప్పిస్తే వీటికి డబ్బు డాలర్లలో చెల్లించవలసివుంటుంది కనుకనూ, బ్రిటనుకు డాలర్లు కొరతగా వున్నవి కనుకనూ, ఈ ఉత్తరువు చేసినట్లు కారణం చెప్పారు. కాని అమెరికా ప్రభుత్వం ఈ సమాధానాన్ని అంగీకరించక అది అమెరికన్ ఫిల్ము పరిశ్రమకు ఆటంకాలు కలిగించేనిమిత్తమై చేయబడినదేనని, చెప్పి నేడు వాషింగ్టనులోని బ్రిటిష్ రాయబారికి నిరసన తెలియజేసినట్లు 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' వాషింగ్టన్ విలేఖరి వ్రాయుచున్నాడు. (యు. ప్రె.)



భారత సర్వసేనాని జనరల్ కె. ఎం. కరియప్ప ఇటీవల జమ్మూ వెళ్ళినప్పుడు మహారాణి సేవాదళ బాలికల కవాతు ప్రదర్శనం వీక్షించారు. కాశ్మీర్ మహారాజా, మహారాణీ, మేజర్ జనరల్ రాయ్‌లతో కరియప్ప ఆ ప్రదర్శనానికి వెళ్లుతూండటం ఈ చిత్రంలో కానవచ్చును.

జర్మనీ విభజన: తూర్పు భాగానికి ప్రత్యేక ప్రభుత్వం

జూన్ 1-కి నిర్మాణకలాపం పూర్తికావాలని సోవియట్ ఆదేశం

బెర్లిన్, ఏప్రిల్ 19: క్రెమ్లిన్‌లోని జర్మన్ వ్యవహారాల నిపుణుడు, జర్మనీలోని మాజీ సోవియట్ రాయబారి, 1941 లో రిబ్బెన్ ట్రాప్ చేసిన యుద్ధ ప్రకటన నందుకున్న డెకెనసోవ్ గారు తిరిగి బెర్లిన్‌కు వచ్చారు. వీరు పశ్చిమ దేశాలపై ఒక క్రొత్త రకం నరాల యుద్ధాన్ని "ప్రారంభించ వచ్చునని బెర్లిన్ పత్రిక 'డెర్ అబెండ్' వ్రాసింది.

తూర్పు జర్మనీ రాజ్యాన్ని స్థాపించి దానితో సంధిని చేసుకుని పశ్చిమ జర్మన్ ప్రాంతాల సమాఖ్య నిర్మాణానికి విరుద్ధంగా పోరాడడమే రష్యా సంకల్పమని ఈ పత్రిక ప్రకటించింది. అప్పటితో రష్యాకు చెందవలసిన జర్మన్ నష్ట పరిహారాలు నిలుపు చేయబడతాయని డెకనసోవ్ గారు వాగ్దానం చేశారట.

తూర్పు జర్మను రాజ్యం సత్వరమే స్థాపించ బడాలని వాదిస్తూ రష్యన్ రాయబారి, సోమియనోవ్ గారు తూర్పుజర్మన్ కమ్యూనిస్టు నాయకులకి ఇలా చెప్పారట:— "తూర్పు జర్మనీ రాజ్య సత్వరస్థాపనకు సోవియట్ తిరిగి చర్చలను తీసుకొనగలదు." జూన్ 1వ తేదీ లోగా అట్టి ప్రభుత్వ మేర్పడాలని దరాదేశించినట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు దిగ్బంధన సంతంచేసే విషయంలో సోవియట్ బెర్లిన్ లోని బ్రిటిష్ అధికారులకెట్టి సూచనలను చేయలేదని అధికారులొకరు తెలిపినట్లు గ్లోబ్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఆర్. ఎస్. ఎస్ ఖైదీల విడుదల

తూ. పంజాబు ప్రభుత్వ ఉత్తరువు

సిమ్లా, ఏప్రిల్ 19: ఆర్. ఎస్. ఎస్. ఖైదీలలో ఆరుమాసాలవరకు శిక్షవిధింపబడి సగం శిక్షను అనుభవించిన వారి నందరినీ విడుదల చేయవలసిందిగా తూర్పుపంజాబు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఇంతవరకు నిరశనవ్రతం పూనిన 10 మంది ఆర్. ఎస్. ఎస్. ఖైదీలు తూర్పుపంజాబు జైళ్ళనుండి విడుదలచేయబడ్డారు.

స్టాలిన్ అధికారంనుండి విరమించుకున్నాడా?

లండన్, ఏప్రిల్ 19: కొలదికాలం క్రితమే పశ్చిమ యూరోపునుండి ప్రాగ్‌కు తిరిగివచ్చిన జెక్ కమ్యూనిస్టు పక్షంలోని ఒక ప్రముఖ నాయకుడు మార్షల్ స్టాలిన్ రష్యా అంతరంగిక, విదేశాంగ విధానాల నాయకత్వంనుండి విరమించుకున్నాడని తనతో చెప్పినట్లు "స్కాట్స్‌మన్" లండన్ విలేఖరి వ్రాసాడు.

"స్టాలిన్ ఆరోగ్యం ఇక చక్కబడని పరిస్థితిలో ఉన్న కారణంచేత" స్టాలిన్ అధికారంనుండి శాశ్వతంగానే విరమించుకుని యుండవచ్చును.

మార్షల్ స్టాలిన్ విరమించడము, ఆయనతరువాత అధికారంలోనికి వచ్చే వారు నిర్ణయించబడకపోవడము కోమిన్ ఫారమ్‌లో కలతకలిగించాయి.

లండన్ సమావేశం: బ్రిటిష్ వర్గాల అభిప్రాయం

బర్మాపై అనధికారికంగా చర్చలు జరుగునని థాకిన్‌నూ ప్రకటన

లండను, ఏప్రిలు 19: ఇకముందు కామన్వెల్తు దేశాల సహకారం బాహ్య సంబంధాలపై కాక, సహకారసూత్రాల ఆమోదంపై ఆధారపడి ఉంటుందనీ, ఇండియా రిపబ్లికుఅయిన తరువాత కామన్వెల్తు సంబంధాలలో ప్రముఖపాత్ర నిర్వహించాలని కామన్వెల్తు దేశాలవారు కోరుతున్నారని, సమావేశంలో ఇండియా ప్రధాని ఇండియా వైఖరిని గురించి స్వయంగా తెలియజేసే విషయాలపై చర్చల ధోరణి ఆధారపడగలదనీ ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

గురువారంనాడు ఆరంభం కానున్న చర్చల ఫలితాలపై ప్రపంచ జనాభాలో నాలుగవవంతు ప్రజల భవితవ్యం ఆధారపడి ఉన్నది. 33 కోట్ల జనాభా గల ఇండియా స్వతంత్ర రిపబ్లికుగా ఉండి ఏ విధంగా కామన్వెల్తుతో సహకరించ గలుగుతుం దనే సమస్య కామన్వెల్తు రాజకీయ నాయకుల నెదుర్కొంటుంది. ఈ రెంటినీ సమన్వయించే సూత్రం సాధించవలసి ఉంటుంది. ఇదివరకులోవలె, బ్రిటిషు సింహాసనానికి కామన్వెల్తురాజ్యాలు సామంతులై ఉండడం అతి ప్రధానంగా కొందరు భావిస్తున్నారు.

అయితే ఈ చర్చలను ఏకముఖంగా ఉంచగల అంశమేమంటే, ఇందులో పాల్గొనే ఎనిమిది రాజ్యాలకూ గల ఆశయ సామ్యమూ, ప్రజాస్వామిక ఆదర్శాలున్నూ. కామన్వెల్తు సమస్యకు వీటి ద్వారానే పరిష్కారం ఏర్పడవచ్చును.

ఇండియా, పాకిస్తాను, సింహళాలు స్వతంత్రం కావడం కామన్వెల్తు జనసంఖ్య నాలుగింతలు కావడమే కాక, దాని కేంద్రం తూర్పుకు మళ్లింది. అందుచేత ఇండియా వైఖరికి అత్యంత ప్రాముఖ్యం ఉంది; ఇండియా నిర్ణయం యొక్క ప్రభావం పాకిస్తాను, సింహళాల రాజకీయ వైఖరిపై ప్రబలంగా ఉంటుంది. కామన్వెల్తురాజ్యాల దేశీయ ప్రతిపత్తులను ఆయా దేశాలు నిర్ణయించుకొన్నట్లే, కామన్వెల్తుతో సంబంధాలనుకూడా ఆవే నిర్ణయించుకో[illegible]. అయితే ఈ నిర్ణయం ఉమ్మడిగా ఆమోదించబడిన సూత్రాలకు అనుగుణంగా ఉండాలి.

ఢిల్లీలో జవహర్లాల్ నెహ్రూతోనూ కరాచీలో లియాకతాలీఖానుతోనూ, బర్మా సమస్యలను గురించి మాట్లాడి వచ్చిన బర్మాప్రధాని థాకిన్ నూ, కామన్వెల్తు నాయకులు బర్మాను గురించి అనధికారచర్చలు జరుపుతారని ప్రకటించాడు.

శుక్రవారం ఉదయంగాని సమగ్ర సమావేశం జరగదని భావించబడుతున్నది. గురువారంలోపుగా బ్రిటిషు ప్రధాని అట్లీ అధినివేశ ప్రధానులు ఒక్కొక్కరినీ కలుసుకొని మాట్లాడుతాడట. అందరికన్నా ఆలస్యంగా లండను చేరనున్న జవహర్లాలుతో అట్లీ గురువారం మధ్యాహ్నం మాట్లాడుతాడట.

కామన్వెల్తు సమావేశాలలో కొన్నిటికైనా ప్రధానులవెంట సలహాదారులుకూడా ఉంటారు. బ్రిటిషు కాబినెటు మంత్రులు కూడా కొన్ని సమావేశాలకు హాజరౌతారట. ఈ సమావేశాలన్నీ ఒక్క వారంలో

(2-వ పేజీ చూడుడు)

సంస్థానంలోను, సరిహద్దుల్లోనూ కమ్యూనిస్టుచర్యలఅరికట్టేయత్నం

చెన్నపట్నానికి హైదరాబాద్ మిలిటరీ గవర్నర్‌రాక: రాష్ట్రప్రభుత్వంతో చర్చలు

మద్రాసు, ఏప్రిల్ 19: మద్రాసు ప్రభుత్వమునకు, హైదరాబాదు ప్రభుత్వమునకు సంబంధించిన సామాన్య సమస్యలను, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలలోని కమ్యూనిస్టు పీడాచర్యలను గూర్చి మద్రాసు ప్రభుత్వంతో తాను చర్చించ దలచితినని నేడు ఈ దకమండ్లంనుండి ఇటకు వచ్చిన మేజర్ జనరల్ చౌధురి అ. ప్రె. విలేఖరితో మాట్లాడుచు వెల్లడించెను. హైదరాబాదు కమ్యూనిస్టులెవరైనా సరిహద్దు జిల్లాలలోనికి ప్రవేశించిరేమో కనుగొనుటకై గూడ తాను చర్చలు జరిపెదనని ఆయన

(3-వ పేజీ చూడుడు)

భారత యూనియనులో చంద్రనగర్ సమైక్యత

ఫ్రెంచి అధికారుల ఆనుకూల్యము

చంద్రనగర్ ఏప్రిల్ 19: జనవాక్య నిర్ధారణ లేకుండా చంద్రనగరును భారత యూనియనులో కలిపివేయవలెనను కోర్కెను భారతదేశమునందలి ఫ్రెంచి అధికారులు ఫ్రెంచి పార్లమెంటుకు నివేదించి యున్నారు. ఇట్లు నివేదించుచు వారు ఈ కోర్కెకు అనుకూలమైన సలహో యిచ్చియున్నారు. ఈ విషయమును పుదుచ్చేరి యందలి ఫ్రెంచి రిపబ్లిక్ కమిషనరు చంద్రనగర్ మునిసిపల్ ఎసెంబ్లీ అధ్యక్షునకు తెలియజేసి యున్నాడు. ఈ కోర్కెను ఫ్రెంచిపార్లమెంటు నిరాకరించిన యెడల జనవాక్య నిర్ధారణ మునిసిపల్ ఎసంబ్లీవారు ఏప్రిల్ 2 తేదీన గావించిన ప్రతిపాదన తీర్మానము ననుసరించి జూన్ 19 న జరుగు నని ఆయన తెలిపియున్నాడు.

ఈ తీర్మానము చంద్రనగర్ మునిసిపల్ ఎసంబ్లీ ప్రత్యేక సమావేశములో గావింపబడియుండెను. జనవాక్య నిర్ధారణయను [illegible] లేకుండా చంద్రనగరును భారతయూనియనులో కలిపివేయవలెనని తీర్మానము ఫ్రాంసు, భారత ప్రభుత్వములను కోరెను.

నిమిట్జ్ భారతదేశా గమనం వాయిదా

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 19: కాశ్మీరు జనవాక్యనిర్ధారణాధికారి అడ్మిరల్ నిమిట్జ్ తమ భారతదేశ ప్రయాణాన్ని ప్రస్తుతానికి వాయిదా వేసుకున్నట్లు తెలుస్తున్నది. ఆహార ఒడంబడికపై ఇండియా, పాకిస్తానులు సంతకాలు చేసేవరకూ వారు భారతదేశానికి బయలుదేరరని చెప్పవచ్చును.

చైనా అంతర్యుద్ధం

అమెరికా వైఖరి

న్యూయార్కు, ఏప్రిల్ 19: చైనాలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి ప్రస్తుతం అమెరికా ఏమీ చేయలేదని అమెరికా ఏమీ చేయలేదని సెనెట్ విదేశాంగ వ్యవహారాల సంఘాధ్యక్షుడు టామ్‌కొనల్లీ నేడు పత్రికావిలేఖరులకు చెప్పారు.

కమ్యూనిస్టు సేనలు యాంగ్సీనిదాటి రావడానికి ప్రభుత్వం సమ్మతింపదు

పీపింగు ప్రతిపాదనల తిరస్కృతి

నాన్కింగ్, ఏప్రిల్ 20: యాంగ్సీ నదిమీదుగా కమ్యూనిస్టుసేనలు దక్షిణాభిముఖులై భారీఎత్తున దండయాత్రను ప్రారంభింతురని నేడు దక్షిణమై పునఉన్న ప్రభుత్వ సైనికస్థావరములందు సంచలనము అధికమైనది. అర్ధరాత్రిలోగ కమ్యూనిస్టులు తమషరతులను అంగీకరించుటకు నిర్ణయించినగడువు తీరిపోవుటతో నాన్కింగ్ నుండి ప్రభుత్వప టాలములు చింకియాంగ్‌కు బయలుదేరి వెళ్లుచున్నవి. చింకియాంగ్‌లో భీకరసంగ్రామము సాగుచున్నట్లు ఇక్కడికివార్తలువచ్చుచున్నవి.

యాంగ్సీనదిని దాటడానికి తమకు సంపూర్ణమైన స్వేచ్ఛఉండాలని కమ్యూనిస్టులు పెట్టినషరతులను ప్రభుత్వం అసందిగ్ధముగ తిరస్కరించినట్లు రూఢిగా తెలుస్తున్నది. కమ్యూనిస్టులు పెట్టినగడువును పెంచవలసిందని ప్రభుత్వం ఎదురు ప్రతిపాదనలను చెప్పినట్లుకూడా తెలుస్తున్నది.

గంటల పంచాంగం

విరోధి సం॥ చైత్ర బ॥ నవమి 1949సం॥ ఏప్రిల్ 21 గురువారం నవమి ఘ. 11-12 ప్ర ఘ.87 నక్షత్రం ఘ. 10-3 ల 11-50 వ.

బ॥ దశమి ఏప్రిల్ 22 శుక్రవారం దశమి ఘ. 1-22 ; ఘ. 8 15 నక్షత్రం తె 4-30 వ.

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ చైత్ర బ॥ నవమి

గురువారం

శుభస్య శీఘ్రం

ఒకప్పుడు, భారతదేశము స్వాతంత్ర్యమును పొందక పరిపాలనాధికారము కేంద్రమున, రాష్ట్రములలో కాంగ్రెస్ పరము కాని కాలమున, భాషాప్రయుక్తముగ భారతరాష్ట్రముల పునర్నిర్మాణము గురించి ఎవరికి యెట్టి సందేహములును లేవు. ఆంధ్రప్రతినిధుల రాయబారవర్గమునకు, కాంగ్రెస్ కార్యవర్గము పది సంవత్సరముల క్రితము "దేశము స్వాతంత్ర్యమును పొందిన వెంటనే కాంగ్రెస్ రాష్ట్ర పునర్నిర్మాణము విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించును" అని హామీ నొసగిన తరువాత ఆంధ్రరాష్ట్ర నిర్మాణము గురించి ఆంధ్రులలో అత్యధిక సంఖ్యాకులకు ఎట్టి అనుమానములులేవు. 1947 ఆగస్టు 15 వ తేదీ మొదలు ఈనాటివరకు అధికారమునందున్న కాంగ్రెస్ వాదులు, తదితరులుకూడ, అనుసరించుచుండిన విధానమును గమనించిన, భాషా రాష్ట్ర నిర్మాణమునకు సంబంధించి, ఒక దశాబ్దమునకు పూర్వము ఉండిన పరిస్థితులు నేడు లేవని, అప్పటి విశ్వాసమునకు నేడు ఆస్కారములేదని స్పష్టమగుచున్నది.

సత్వర రాష్ట్ర నిర్మాణమును వాంఛించువారు కొంత త్యాగము చేసినగాని వారి వాంఛ తీరదని అగ్రనాయకత్రయ నివేదిక స్పష్టపరచినది. చెన్నపట్నము ఆంధ్రరాష్ట్రము కావలెనన్న పట్టు సడలించనిచో ఆంధ్రులకు రాష్ట్రము రాదని ఆంధ్ర నాయకులు అభిప్రాయపడుచుండినట్లు అంతమాత్రముచేత [illegible] లేదు. ఆంధ్ర నాయకులు చెన్నపట్నముపై తమకుగల హక్కులను వదులుకొందురని భావించుటకు తగిన నిదర్శనములు లేవు. పూర్తిగ ఆంధ్రుల నగరమైన బరంపురమును ఒరిస్సాలో చేర్చివేయుట, ఆ నగరముతోపాటు ఆ సరిహద్దున అనేక ఆంధ్ర ప్రాంతములను ఒరిస్సాలో కలిపివేయుట [illegible] త్యాగమును ప్రదర్శించిన ఆంధ్రులు ఈనాడు చెన్నపట్నము విషయమై పట్టు విడిచివేయుదురను భయము ఎవ్వరికిని అవసరము లేదు.

చెన్నపట్టణముపై ఆంధ్రులు తమ హక్కులను వదలుకొనుటకు [illegible] కొంత వింతగ, విపరీతముగ కన్పించవచ్చును. నగరమునందలి ఆంధ్రులకు నగరముపై గల హక్కు [illegible] చెన్నపట్నము [illegible] [illegible] కలిసి ఉండవలెనే గాని, వారు తమ హక్కులను వదులుకొనవలెనని హెచ్చరించుట తగదు. ఆంధ్రరాష్ట్రములో చెన్నపట్నము చేరవలెనను వాదమును మాత్రమే ఆంధ్రులు వదులుకొనగలరు. నగరమునందలి ఆంధ్రులు తమ నగరము ప్రత్యేక రాష్ట్రముగ ఏర్పడవలెనని, సాంబయినవలెనే చెన్నపట్టణముకూడ "జాతీయనగరము" కనుక ప్రత్యేక పరిపాలనతో, ఒక ఉపరాష్ట్రముగ నుండవలెనని కోరిన, అట్టి కోర్కెను ఆంధ్రులు బలపరచక ఉండలేరు. కనుక చెన్నపట్నముపై ఆంధ్రులు తమ హక్కును నేడు గాదు గదా, ఇకముందెన్నడుకూడ వదులుకొనజాలరు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము గురించి, అవసరమైన తీర్మానములు చేయించుట, అందుకు సంబంధించిన ప్రజాసమ్మతి సేకరణ విషయమై రాష్ట్రపతి డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు ప్రత్యేక శ్రద్ధవహించి కృషి చేయుచున్నందున రాష్ట్ర సత్వర నిర్మాణమునకు ఎట్టి అవరోధములు ఉండవని విశ్వసింపవచ్చును. రాష్ట్రప్రధాని కుమారస్వామి రాజాగారు ఇటీవల ఢిల్లీనుండి తిరిగి వచ్చినపుడు ఆంధ్రపత్రిక విలేఖరి ప్రశ్నలకు సమాధానముగ 1950 ఏప్రిల్ 1-వ తేదీకి ఆంధ్రప్రాంతమునకు ప్రత్యేక పరిపాలన ఏర్పడగలదని చెప్పిరి. సరిహద్దులు సమ్మతిపై నిర్ణయమగునపుడు, కేవలము ఆస్తుల, అప్పుల పంపకమునకు సంవత్సర వ్యవధి అవసరము వుండదు. అనవసర కాలహరణము వలన అంచనాలలో తప్పులేర్పడగల ప్రమాదము కూడ గలదు. లెక్కల తయారుచేయు శాఖయందు ఇప్పటికె ఇట్టి ప్రయత్నములు జరుగుచున్నవని, ఆ శాఖయందున్న ఆంధ్ర ఉద్యోగుల ఇతరశాఖలకు మార్పుట జరుగుచున్నదని "వదంతులు" ప్రచారమగుచున్నవి. ఈ వదంతులు నిరాధారములగునని ఆశించుచున్నాము.

శాసనసభల ఆంధ్ర సభ్యులు అగ్రనాయకత్రయ నివేదికను ఆమోదించి, అనంతరము రాష్ట్ర శాసనసభలు లోగడ చేసిన తీర్మానము, ఆంధ్రసభ్యులు చేసిన తీర్మానమును పురస్కరించుకొని రాష్ట్ర మంత్రివర్గము కేంద్రప్రభుత్వమునకు ఆంధ్రరాష్ట్రమును వెంటనే నిర్మింపవలెనని సిఫార్సు చేసిన, గవర్నరు జనరలు భారత ప్రభుత్వ చట్టమునందలి 290 సెక్షను ప్రకారము ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు ఉత్తరువుచేయును. ఈ కార్యకలాపమునకు నెలల వ్యవధి యవసరములేదు. ఆస్తి, అప్పు పంపకములు పూర్తియగుటకు కొంత వ్యవధి కావలసియుండును. అది ఏమైనను వెంటనే ప్రారంభమైన 1949 ఆగస్టు 15 వ తేదీనటికి ఆంధ్రప్రాంతమునకు ప్రత్యేక ప్రభుత్వమేర్పడగలదు. నిర్ణయము జరిగినది గనుక, ఆ నిర్ణయమును అమలు జరుపుటయందు జాప్యము ఉండరాదు. కాలహరణమువలన, సులభముగ పరిష్కారము కాగల సమస్యలు ఎల్లు క్లిష్టమగునో ఈ భాషారాష్ట్ర నిర్మాణ వ్యవహారమే స్పష్టము చేయుచున్నది. ఈ అవసర సమయమునందైనను అన్ని వర్గములవారు కలిసిమెలిసి పని చేయుదురని, త్వరలోనే ఆంధ్రరాష్ట్రము ఏర్పడగలదని విశ్వసించుచున్నాము.

భారతదేశములో రైల్వే ఇంజన్ల నిర్మాణము

బెంగాలులో కర్మాగారము నిర్మింప సన్నాహములు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 : భారతదేశములో రైల్వే ఇంజన్ల నిర్మాణమునకై సన్నాహములు భాగా సాగుచున్నవి. ప. బెంగాలునందలి అసన్‌సోలు దగ్గర మిహీయాం అను పట్టణములో ప్రభుత్వ కర్మాగారమునందు 1951 సం॥ములో మొదటి ఇంజను నిర్మాణము పూర్తియగును. ఇప్పుడు మిహీయాము శ్రీ సి. ఆర్. దాసు పేర 'చిత్తరంజన్' అనిపిల్వబడుచున్నది. ఈ కర్మాగార నిర్మాణమునకు 14 కోట్ల రూపాయలు పైగా వ్యయమగును. ఈ కర్మాగారము సంవత్సరమునకు 120 ఇంజన్లను, 50 బాయిలర్లను నిర్మించగలుగును. ఈ కర్మాగారము, టాటా ల ఇంజన్ల ఫ్యాక్టరి రెండు కలిసి భారతదేశమునకు కావలసిన ఇంజన్లను తయారు చేయునని తలపబడుచున్నది. ప్రారంభమున ఈ కర్మాగారము 'స్పాండెర్డు' ఇంజనుల భాగములను తయారుచేయును.

ఇంజన్లు కొరవగా నుండుటచేత బహు విస్తృతమైన భారత రైల్వేలు సమగ్రముగా పనిచేయజాలకున్నవి. బ్రిటిష్ ప్రభుత్వ విధాన ఫలితముగా భారతదేశము ఇంజన్లకును, యంత్రపరికరములకును విదేశములపై పూర్తిగా ఆధారపడవలసి వచ్చినది.

యుద్ధసమయమునను అనంతర దేశవిభజనసమయమునను ఇంజన్లను ఎక్కువగా ఉపయోగించుటచేత చాలా ఇంజన్లు మూలబడి, ఇంజన్ల కొరత హెచ్చినది. దాదాపు 7 వేలఇంజన్లలో 1291 ఇంజన్లు మార్చి 31 తేదీన వయస్సు మీరినవైనవి. ఇంకా 179 రాబోవు సంవత్సరము మార్చి 31 నాటికి వయస్సు మీరినవగును. ఇంజను 40 సంవత్సరములు పనిచేయును. అటుతరువాత వానిని భరించుటకు చాలా ఖర్చగును. వానిని ఉపయోగించి వేయవలసి యుండును. ఇంజన్ల విడిభాగముల కొరత కూడ విస్తారముగానే యున్నది. ఈ ఇంజన్లలో చాలాభాగము కంపెనీ పరిపాలన సమయమున కొనబడినవి. స్థానికావసరములకు, లేక స్థానికముగా లభించుపొందును అవి తగియుండెను. ఇందువల్ల ఒకభాగములు మరియొక ఇంజనుకు ఉపయోగపడకుండెను. యుద్ధమునకు పూర్వము విడిభాగములు పుష్కలముగానే యుండెను. కాని యుద్ధసమయమున రైల్వేలవారు వానినన్నిటిని ఉపయోగించుకొనిరి. అవి విదేశములనుండివచ్చు అవకాశము లేకపోయెను. యుద్ధానంతరము పరిస్థితులు మెరుగుగా లేకుండెను. 'క్రెస్ ఆక్సెల్సు' లేకపోవుటచేత బి.బి.సి.ఐ. రైల్వేలో 7 ఇంజన్లు ఒకసంవత్సరకాలము మూలబడియుండెను.

ఇంజన్ల కొరత తీర్చుటకు రైల్వేలవారు విదేశములకు సాంకేతిక శాస్త్రజ్ఞుల రాయబారములు పంపిరి. ఎంత ఖర్చయినను సరే బ్రిటన్, అమెరికా, కనడాలలో సాధ్యమైనన్ని యింజనులు కొనవలసినదని వారిని ఆజ్ఞాపించిరి. వారు వెళ్లి ఇంజన్లకు ఆర్డర్లిచ్చిరి. యుద్ధపూర్వపుధరలకు నాలుగు రెట్లు ధర వారు పెట్టవలసివచ్చెను. విదేశములలో వారు మొత్తము 863 ఇంజన్లకు ఆర్డర్లిచ్చిరి. వానిలో 100 ఇంజన్లు యిదివరకే వచ్చినవి. గత సంవత్సరము రైల్వేల మిషన్ కమిటీ బ్రిటనుకు, విర్గోపా యందలి యితర దేశములకు వెళ్లి, విడిభాగములను సంపాదింపగలిగెను. ఇంతే గాక భారతదేశ ఇంజన్ల నిర్మాణ కర్మాగారమునకు ఈ యంత్రములు, జర్మనీ స్పెషలిస్టుల సహాయమును ఆయన సేకరించగలిగెను.

'చిత్తరంజన్' కర్మాగారము

ప్రభుత్వమువారి ఇంజన్ల కర్మాగారము నిర్మింపబడుచున్న 'చిత్తరంజన' అన్నిటికి అనుకూలమైన ప్రదేశములో నున్నది. పనివారు ఎల్లకొల్లలుగా నున్న సాంథాల్ పరగణా జిల్లా సీహారపురంవలి మాన్ భూమ్ జిల్లా చిత్తరంజను పరిసరమున నున్నవి. బొగ్గు ఉత్పత్తి ప్రాంతములు, ఉక్కు ఉత్పత్తి ప్రాంతములు కూడా దానిదగ్గర నున్నవి. ఈ కర్మాగారములో విడిభాగములను చేయుటకును, ఇంజన్లను చేర్చుటకును ఒక జేయు యింత్రములు ఉపయోగింపబడును. కర్మాగారమునకు, దాని అనుబంధములకు 3 కోట్ల 50 లక్షల రూపాయలు, సిబ్బందికి పట్టణము నిర్మించుటకును, వారి క్షేమమునకై యేర్పాట్లు చేయుటకును 2 కోట్ల 20 లక్షల రూపాయలు, యంత్రములకు 3 కోట్ల 60 లక్షల రూపాయలు, విద్యుచ్ఛక్తి వసతులు మున్నగువాని యేర్పాటుకు ఒక కోటి రూపాయలు, కర్మాగార వసతులకు 2 కోట్ల రూపాయలు, నిర్మాణ సిబ్బందికి ఒక కోటి రూపాయలు ప్రత్యేకించబడెనని. 6 వేల కుటుంబములు నివసించుటకు తగిన పట్టణము నిర్మింపబడును. [illegible] కాని ఈ [illegible] [illegible] కర్మాగారము [illegible] నిర్మింపబడుచుండెను.

బ్రిటిష్‌వర్గాల అభిప్రాయం

1 వ పేజీ తరువాయి

నుగిపోతునట. సిన ఆదివారాలలోనూ గాచన్పలు జరుగుతునట.

సమావేశం గురించి దైనిక ప్రకటనలు వెలువడవనీ, సమావేశాంతంలో చివ్వలో పొన్నొన్న వారు కోరినపక్షంలో మాత్రమే ప్రకటన జరుగుతుందనీ అధికారయుతంగా తెలియజేయబడింది.

గురువారంనాడు అతిథులకు చేసేవిందు ఏర్పాట్లు పూర్తిచేయడానికి క్వీన్ శ్రీ రాజవంశములు లండను వచ్చారు. ఈ విందుకు రాజమాత, యువరాణి ఎలిజబెత్, ఆమె భర్త ఎడింబరో ప్రభువు, గ్లౌస్టరు ప్రభు దంపతులూ కూడా వస్తారట.

ప్రధానుల రాక

లండను, ఏప్రిల్ 20 : బ్రిటిషు కామన్వెల్తుతో ఇండియాభావి సంబంధాలను గురించి తనమంత్రివర్గంతో చర్చలు జరిపి నేరుగా బొంబాయినుండి విమానంపై నేటిసాయంకాలానికి ఇక్కడికి చేరుకుంటున్న ఇండియా ప్రధాని ఇక్కడికివచ్చే వారిలో ఆఖరువాడు.

దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ డేనియల్ మలాన్, విదేశీయ వేశాలలో కెనడా ప్రధానికి ప్రతినిధిగా వ్యవహరించుచున్న కెనడా విదేశాంగమంత్రి లెస్టర్ పియర్సన్ గార్లు ఇదివరకే లండనుచేరారు. సింహళ ప్రధాని సేనానాయక నేటి ఉదయం లండనుచేరుకున్నాడు. న్యూజీలాండు ప్రధాని పీటర్ ఫ్రేజర్, ఆస్ట్రేలియా ప్రధాని జె. బీ. చిప్లీ, పాకిస్తాను ప్రధాని లియాకత్ ఆలీఖాను లు నేటిఉదయం రోములో విమానాలపై లండనుకు బయలుదేరారు.

కెనడా విదేశాంగమంత్రి పియర్సన్ నిన్న పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, నేటి ప్రపంచ అగ్రగణ్యులలో జవహర్లాలు నెహ్రూ ఒకడనీ, కెనడా మాజీ ప్రధాని మెకంజీకింగు వద్దనుండి నెహ్రూకు వ్యక్తిగత మైన సందేశం తెచ్చాననీ చెప్పాడు.

కెనడా ప్రధాని కెనడాలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ప్రపంచ రాజకీయాలలో కామన్వెల్తు అపూర్వమైనదనీ, ఏవిధంగానైనా ఇండియా సింహళాలకు అందులో స్థానం కల్పించాలనీ, ఈ దేశాలు రిపబ్లికులుగా పరిణమించినప్పటికీ పశ్చిమ యూరపు రాజ్యాలకూ ఈ ఆసియా రాజ్యాలకూ సంబంధబాంధవ్యాలుండడం అవసరమనీ, అవి కామన్వెల్తునుంచి వైదొలగడం జరిగితే శోచనీయమనీ అన్నాడు.

యాంగ్సీనదిపై కాల్పుల ఫలితంగా బ్రిటిష్ నౌకకు తీవ్ర నష్టం

నాన్‌కింగ్, ఏప్రిల్ 20 : 1875 టన్నుల పరిమాణంగల బ్రిటిషు యుద్ధనౌక అమెథిస్ట్, నేడు, యాంగ్సీనది కిరువైపులనుండి జరిగిన కాల్పులలో తగుల్కొని విపరీతంగా నష్టపడి మెరకబట్టింది. 1710 టన్నుల బ్రిటిష్ డిస్ట్రాయర్ కాన్సార్ట్ నాన్‌కింగ్ నుంచి, 1470 టన్నుల

ఇంగ్లాండు ఓడనుండి పెద్ద సంగతి తెలిసినట్లు ఆమోదించకుండా బ్రోసి పెట్టింది.

బ్రిటిష్ యుద్ధ నౌక బ్లాక్‌స్వాన్‌హాంగ్ కాంగ్ నుంచి అమెథిస్ట్ రక్షణార్థం వెంటనే బయలుదేరివచ్చుచున్నది.

తీవ్రకాల్పులకు గురియై విపరీతముగ నష్టపడి మెరకబట్టినట్లు అమెథిస్ట్‌నుంచి ఉదయం 9-30 గంటలకు సిగ్నల్ వచ్చిందని, బ్రిటిష్ రాయబార కార్యాలయం ప్రకటించింది. యాంగ్సీ ఉత్తరగట్టున, జనీప్రధానాలోకి ఎగువగా చింకియాంగ్‌కు 30 మైళ్ళ దూరంలోనూ, నాన్‌కింగ్‌కు 60 మైళ్ళ దూరంలోనూ, ఉన్న ఒక గ్రామం దగ్గర యీ కాల్పులు జరిగినవట.

అమెథిస్ట్ బ్రిటిషు యుద్ధనౌకనున్నట్లు శిబిరం వ్యాపనముగల ఇరువైపులు, ఉన్నవి. ఇది నదిలో ప్రయాణం చేస్తున్నట్లు చీనా ప్రభుత్వానికి తెలుసును. హాంగ్, నాన్‌కింగ్ ల మధ్య యాంగ్సీ, ఉత్తరగట్టున కమ్యూనిస్టులు, అనేక కీలక స్థావరాలను ఆక్రమించుకొని ఉన్నారు.

కమ్యూనిస్టు దండయాత్ర నేడే ప్రారంభమౌతుంది

యాంగ్సీనదిని బలవంతంగా దాటుతూ దక్షిణపుగట్టున తమ స్థావరాలపై, భారీ దెబ్బతీస్తున్న కమ్యూనిస్టు సేనలు నేడే దండయాత్ర ప్రారంభించగలవని, చైనా ప్రభుత్వాధికారులు అనుకొంటున్నారు. నాన్‌కింగ్ హాంగ్‌కాంగ్ నదిమధ్య ప్రాంతంలో కమ్యూనిస్టులకు ప్రధానస్థావరాలు [illegible] సాగుచున్నది. నిన్న ఆదివారంనాడు తీవ్రంగా ఫిరంగి కాల్పులు జరిగినవి [illegible] కమ్యూనిస్టులు ఆక్రమించుకొన్నారు. ఈ దీవులు నాన్‌కింగ్‌కు తూర్పున 60 మైళ్ల దూరంలో నున్నవి.

రాష్ట్రప్రభుత్వాలకూ, కాంగ్రెసు కమిటీలకూ మధ్య సామరస్యం

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సర్క్యులరు

న్యూఢిల్లీ, ఏప్రిలు 20 : ఇకముందు రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వాలకూ రాష్ట్ర కాంగ్రెసు కమిటీలకూ మధ్య సామరస్యం సాధించడానికిగాను సూచనలు చేస్తూ రాష్ట్రపతి డా. పట్టాభి తయారుచేసిన సర్క్యులరు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకూ, రాష్ట్ర కాంగ్రెసు కమిటీలకూ పంపబడింది.

రాష్ట్ర పరిపాలనలో రాష్ట్ర కాంగ్రెసువారు జోక్యంకలిగించుకొనే అవకాశం లేదు. కాని ఇప్పుడు రాష్ట్రప్రభుత్వాలు పాలనా విధానాలను గురించి రాష్ట్ర కాంగ్రెసులతో సంప్రతించడానికి అవకాశం ఇవ్వబడింది. ఇట్టి సంప్రతింపులు ఇదివరలో సర్వత్రా, సర్వదా జరగకపోవడం మూలాన రాష్ట్ర కాంగ్రెసులు ప్రభుత్వాలను బహిరంగంగా విమర్శించడం జరిగింది.

ఇదివరలో కాంగ్రెసు అధ్యక్షులు ఈ పద్ధతిని నిరుత్సాహపరిచినప్పటికీ, కొన్ని రాష్ట్ర కమిటీలకు నిజమైన కష్టాలుండి తరుచు సలహాలడగడం జరుగుచున్నది. కనుక ఇకముందు సామరస్యం సాధ్యం కావడానికి ఈ క్రింది సూచనలు చేయబడుచున్నవి.

ప్రతియేడూ కాంగ్రెసు ప్రభుత్వంవారు ఆ రాష్ట్రంలోని రాష్ట్ర కాంగ్రెసు కమిటీ, లేక కమిటీల అధ్యక్షత, ప్రధాన కార్యదర్శులను ఒక సమావేశానికి పిలిచి, ఆ సంవత్సర శాసన కార్యక్రమాన్నీ, ముఖ్యపాలసీలనూ వారికి నివేదించాలి. ఈ విధంగా వివిధ విషయాలను గురించి రాష్ట్ర కమిటీల అభిప్రాయాలను ప్రభుత్వాలు తెలిసికొనగలుగుతవి.

అయితే రాష్ట్ర ప్రభుత్వాలు శాసనాలు మాత్రమే చేయవు. ఏడాది పొడుగునా చేయబడే శాసనాలన్నిటిని గురించి ముందుగా ఊహించడం కూడా సాధ్యం కాదు. అందుచేత ప్రభుత్వంవారు తీసుకురాదలచిన బిల్లులను ముందుగా రాష్ట్ర కాంగ్రెసు కమిటీలకు పంపి, వాటిని గురించి జిల్లాలలో తగిన ప్రచారం జరిగే అవకాశం ఇవ్వడం మంచిది.

ఒక ఉదాహరణ. అమ్మకపుపన్ను గురించి ఇప్పుడందరికీ తెలుసు. 1938 లో ఇది మొదటిసారి అమలులోకి వచ్చినప్పుడు దీనినిగురించి మద్రాసులోనూ, జిల్లాలలోనూ ప్రచారంచేసి ప్రజల అపోహలూ, ప్రత్యేకించి వర్తకుల అపోహలూ, పోగొట్టేభారం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకమిటీపై పడింది. శాసనాల యొక్క సూత్రాలను ప్రభుత్వాలు నిర్ణయించినప్పటికీ వాటిని అమలుజరిపే విధానాలను గురించి రాష్ట్ర కాంగ్రెసుల సలహా తీసుకోవచ్చును.

శాసనాలమాట అటుంచి, పరిపాలన విషయంలోకూడా అనేక సమస్యలపై రాష్ట్రకమిటీల సహాయం అవసరం. రేషనింగు, కంట్రోల్సు, దొంగవ్యాపారం, అవినీతి ఈ క్రిందివి. అయితే వ్యక్తులకు ఉద్యోగం ఇవ్వడంలోగాని పర్మిట్లులూ, లైసెన్సులూ ఇవ్వడంలోగాని రాష్ట్ర కమిటీలూ, అందులోని వ్యక్తులూ జోక్యం కలిగించుకోవచ్చునుకోరాదు. తరుచు అధికారులు స్వేచ్ఛగానూ అధికారదర్పంతోకూడా అనుచితంగా ప్రవర్తించినట్లు స్థానికసంఘాలకు ఫిర్యాదులు వచ్చినప్పుడు, వాటిపై ఆసంఘాలు స్థానికాధికారులకు ఈ ఫిర్యాదులు అందజేసినట్లయితే సత్వర న్యాయంజరిగే అవకాశం ఉంది. అయితే ఈవిధంగా ఫిర్యాదులు అందజేయడానికి, సహాయంకలిగించుకొనడానికి గల తేడా గుర్తించాలి. అనధికారప్రజల సలహాలను ఉపయోగించుకొనడంలో అధికారుల వైఖరికూడ కలిసి రావాలి. ఈ వైఖరి కేవలమూ అధికారదర్పంతోకూడినదిగా ఉండరాదు. కేవలమూ సలహాలను సాధించేదిగానూ ఉండరాదు. అనధికారులపై ఆధికారపూర్వక ఆజ్ఞాపూర్వకంగానూ ఉండరాదు, ప్రార్థనాపూర్వకంగానూ ఉండరాదు. రాష్ట్రప్రభుత్వాలూ, రాష్ట్ర కాంగ్రెసు కమిటీలూ కూడా ఈవిషయాలలో "ఆత్మ" దర్శించి, విశ్వాసము, వివేచనా కలిగి వ్యవహరించాలి. సలహా ఇవ్వడంలోనూ, పుచ్చుకోవడంలోనూ ఆలోచనలు చేయడంలోనూ కూడా ఉభయపక్షాలవారూ సరి అయిన పద్ధతులు అనుసరించవలసిన అవసరం ఎంతైనా వున్నది.

కాంగ్రెసులోని ఉన్న తాధికారులకు లెజస్లేచరు పార్టీలో [illegible] చేసే అధికారం లేని సభ్యత్వం ఇవ్వడంవల్ల కాంగ్రెసు కమిటీలకూ ప్రభుత్వాలకూ మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడింది. రాష్ట్రకాంగ్రెసులలో కూడా ప్రభుత్వాలకూ, లెజస్లేచరు పార్టీలకూ మధ్య ఇదేవిధంగా ఏర్పాటు జరిగితే లాభదాయకం. ప్రభుత్వ కార్యాలు జరుగుతున్నట్లు [illegible] ప్రభుత్వాలలో సామాన్యులైతే, కాంగ్రెసు కమిటీలలో పనిచేసే వ్యక్తులు, ఉద్యోగాలు, ప్రమోషనులు, [illegible] పర్మిట్లు, లైసెన్సులు, కంట్రాక్టులు మొదలైనవానిలో అక్రమాలు జరుగుచున్నట్లు తరుచు ఫిర్యాదులు వస్తూ ఉంటవి. వీటివిషయంలో ఎంతో జాగరూకతతో వ్యవహరించవలసి ఉంటుంది. వీటిని విచారించి న్యాయం జరపడానికి, కేంద్రప్రభుత్వం [illegible], రాష్ట్రప్రభుత్వాలుకూడా ఫిర్యాదుల బాధలు ఏర్పాటుచేసి అందులో పరువుగల కాంగ్రెసువారికి ప్రవేశం కలిగించవచ్చు.

ఈ సూచనలు ఏవిధంగా ఆచరణలో పెట్టబడుతున్నవనే విషయం గురించి రాష్ట్ర కాంగ్రెసు కమిటీలున్నూ, రాష్ట్ర ప్రభుత్వాలున్నూ పార్లమెంటరీ బోర్డు వారికి మూడునెలల కొకసారి నివేదిక పంపుకోవాలి.

ఆయుధసామగ్రి పరిశ్రమ స్థాపన

విదేశీయ కంపెనీల సహాయమునకై కృషి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 : 'భారమైన ఆయుధసామగ్రి నిర్మాణమును పెంపొందించుటకై ఇతరులను విదేశీయ కంపెనీల సహాయము పొందుటకు భారతప్రభుత్వ రక్షణశాఖవారు కృషిచేయుచుండిరని రక్షణశాస్త్రసభను ప్రారంభించుచు శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన శాఖ కార్యదర్శి డా॥ ఎస్. ఎస్. భాట్నగర్ గారు చెప్పిరి.

ఇదివరలో తాము ప్రవేశింప వీలులేని రంగములలో ఈ విదేశీయ కంపెనీల తెలివితేటలను, మన శాస్త్రజ్ఞులు ఉపయోగించుకొను అవకాశముండునని డా॥ భాట్నగరు గారనిరి.

ఈ సభకు భారత సర్వ సేనాధిపతి జనరల్ కరియప్పగారు ఉన్నత సైనిక, నౌక, విమాన శాఖాధికారులు సుప్రసిద్ధ శాస్త్రజ్ఞులు హాజరైరి.

భారతదేశములో యిట్టిసభ జరుగుట ఇదియే ప్రథమము. దేశ రక్షణకు సంబంధించిన విషయములలో పరిశోధన ప్రోత్సహించుటకై ఈ సభ సమావేశపరుపబడినది. దేశరక్షణ సంస్థలలోను విశ్వవిద్యాలయములలోను, పరిశోధన సంస్థలలోను, పనిచేయుచున్న శాస్త్రజ్ఞు లొకచోట, చేరి వివిధ విషయములను చర్చించుటకు ఈ సభ అవకాశ మొసంగును.

సైన్యమునకు అత్యంతప్రధానమైన ఖనిజములు భారతదేశములో కొరవగా నున్నవని, వీనిని విదేశములనుండి ఎగుమతిచేసికొనవలెను లేదా భారతదేశములో వీనికి బదులుగా ఉత్పత్తి చేసికొనవలెనని డా॥ భట్‌నగరు గారనిరి. మనకు ఈ ఖనిజములు ఎంతగా లభ్యమగునో పరిశోధించవలెననిరి. జొన్నమునుండి, ఇతర పదార్థములనుండి నూనెను తయారుచేయు కృషి తీవ్రముగా సాగవలెననిరి. జిప్సమ్‌నుండి సల్ఫ్యూరిక్ ఆసిడ్‌ను, సల్ఫర్‌ను (గంధకము) తయారుచేయుటకు తొలి ప్రాధాన్య మొసంగవలెననిరి. సివిల్, మిలిటరీ అధికారులు ఉపయోగమునకై బొగ్గునుండి వాయువు ఉత్పత్తి పెంపొందించుటకు కృషిచేయవలెననిరి. సైన్యమునకు కావలసిన ఉత్పత్తి ద్రవ్యముల విషయమై విచారణ జరుపవలెననిరి. ఇప్పుడు పరిశ్రమలకై భారతదేశము 80 లక్షల టన్నుల రసాయనిక ద్రవ్యములు [illegible] దిగుమతి చేసికొనుచున్నది. భారతదేశములో రసాయన ద్రవ్యములు చాలా కొరవగా నున్నవని యుద్ధసమయమున తెలియవచ్చెనని వీనిని అభివృద్ధిచేయవలెననిరి. ఒకానొక దేశముయొక్క రక్షణము ఆ దేశముయొక్క పారిశ్రామికాభివృద్ధిపైనను అవసరమేర్పడినప్పుడు ఆ పరిశ్రమలను అభివృద్ధిచేయుటపైనను ఆధారపడి యుండునని ఆయన చెప్పెను. రెండుయుద్ధములు వచ్చినప్పటికి మనము మన పరిశ్రమలను వృద్ధిచేసికొను అవకాశమును విదేశీయ ప్రభుత్వ మొసంగియుండలేదని జాతీయప్రభుత్వము యిట్టి అవకాశమును కలిగించుననిరి. పారిశ్రామికులు ఉత్పత్తి హెచ్చించునట్లు ప్రభుత్వమువారు చూడవలసి యున్నదనిరి.

పార్టీ మీటింగులో రాబోయే తీర్మానం

చెన్నపురి, ఏప్రిల్ 20 : ఆంధ్రశాసన సభ్యుల సమావేశంలో నేడు, రేపు పార్టీ సమావేశంలోను ఈ విషయమై ఒక తీర్మానం [illegible] [illegible] చున్నది.

[illegible] [illegible] తీర్మానమును ఆమోదించి పంపించిరని తెలియుచున్నది.

బీహార్ జమీందారీ రద్దుబిల్లు

శాసనసభామోదం

పాట్నా, ఏప్రిల్ 19 : బీహార్ జమీందారీ రద్దుబిల్లు (1947సం॥రపు)కు గవర్నర్ జనరల్ సూచించిన సవరణలన్నింటిని, బీహార్‌రాష్ట్ర శాసనసభ నేడు ఆమోదించింది.

జమీందారులకు చెల్లించే పరిహారమునకు సంబంధించిన క్లాజును రెవిన్యూ మంత్రి కృష్ణవల్లభ సాహా సవరణ ప్రతిపాదించగా సభవారు ఆమోదించారు. "నగదు రూపేణా లేక ఋణపత్రముల రూపేణా జమీందారులకు పరిహారం చెల్లించాలి" అనే క్లాజు రద్దయిపోయినది. ఇప్పుడు నిలచియున్న క్లాజు ప్రకారం ప్రకటింపబడిన పరిహారం అంచనాల జాబితా ప్రకారంజమీందారులకుపరిహారం చెల్లించబడవలసి ఉంటుంది. సవరణలను సభవారు ఆమోదించిన పిమ్మట, బిల్లును కౌన్సిల్ (ఎగువ శాసనసభ)కు పంపుతున్నామని స్పీకర్ ప్రకటించెను.

హైద్రాబాదు మదరాసు ఉన్నతోద్యోగుల సమావేశము

మదరాసు, ఏప్రిల్ 20 : "సభ చాల జయప్రదంగా జరిగింది. గత సభవల్ల మంచి ఫలితము చేకూరెను. యిట్టి సభలు తరుచు జరుగుచుండాలని కోరుచున్నాను. ఉభయులకు సంబంధించిన విషయాలు, యావద్భారతానికి సంబంధించినవికూడ యీ సభలో చర్చించి, ఒండొరుల అభిప్రాయాలు తెలుసుకొని కార్యనిర్ణయం చేయవచ్చును."

అని మేజరు జనరలు చౌదరిగారు, నేడు మదరాసు-హైదరాబాదు ప్రభుత్వ ప్రతినిధుల సభ ముగియగా నే పత్రికా ప్రతినిధులు సందర్శించగా తెలిపిరి. మదరాసు ప్రధాని కుమారస్వామి రాజాగారు స్వాగతోపన్యాసమునందు, రెండు నెలల క్రిందట కంటోన్మెంటులో జరిగిన సభ వలెనే, నేటి సభకూడా ఫలప్రదం కాగలదని వాంఛించుచున్నాననిరి.

[మేజర్ జనరల్ చౌదరి 19 వ తేదీ మద్రాసు రాగానే చేసిన ప్రకటన విడిగా ప్రకటింపబడినది.]

మద్రాస్ కౌన్సిల్ సమావేశం

మాజీ ప్రధాని హాజరుకాలేదు

మదరాసు, ఏప్రిల్ 20 : గౌ॥ కుమారస్వామిరాజాగారి మంత్రివర్గం ఏర్పడిన పిమ్మట ప్రథమసారి మదరాసు కౌన్సిలు నేడు ఆర్. బి. రామకృష్ణరాజుగారి అధ్యక్షతన సమావేశ మయినపుడు మాజీ ప్రధాని ఓమండూరు రెడ్డిగారు సభకు రాలేదు. మంత్రిపదవి విడిచిన నామినేటెడు సభ్యులు డా॥ సుబ్బరాయన్‌గారికి ప్రతికూలపక్ష సభ్యుల వెనుక బెంచిలో ఆర్. సూర్యనారాయణరావుగారి ప్రక్కన స్థాన మొసంగబడెను. వారిని కొందరు మిత్రులు ఏదయిన ప్రకటన చేయుదురా యని యడుగ అవసరం లేదనిరి. శ్రీ శ్రీ॥ కస్తూరిరంగయ్యంగారుగారి స్థానే ఎన్నుకొనబడిన కాంగ్రెసుపార్టీ సభ్యులు డా॥ సి. ఎస్. శ్రీనివాసరావుగారు, ఖద్దరు షేర్వాణీ అంగవస్త్రముతోనూ వచ్చి, ముందుగ కార్యదర్శుల స్థానంలో కూర్చొని, ప్రమాణస్వీకార ప్రమాణం చేసిన పిమ్మట డా॥ రాజనుగారి వెనుక బెంచిలో ఆసీనులైరి.

ప్రశ్నోత్తరముల అనంతరం, ప్రతికూలపక్ష నాయకులు డా॥ జానుగారు మాజీ ప్రధాని ప్రకటన చేయుదురా యని అడుగ, మాజీ ప్రధాని హాజరులేరనియు, వచ్చి బాక అదునుగు నూ, లేదా మా అభిప్రాయం వారికి తెలియజేతునుమని డా॥ రాజనుగారనిరి. అధ్యక్షులు—సభవారి కట్టి ఆపేక్ష లేదు. డా॥ జాను :—మాపార్టీ కోరుచున్నారు.

డా॥ రాజను—డా॥ సుబ్బరాయన్‌గారు సభలోనున్నారు. వారు అవసరమయితే ప్రకటన గావించవచ్చును.

అధ్యక్షులు — వారి నాయకుడు రాజీనామా నిచ్చెను. కనుక, సుబ్బరాయన్‌గారు రాజీనామానిచ్చిరి. అంతే, వారు తెలిపిన వారు కనుక అట్టి ప్రకటన చేయరకుండును.

కైరోకు నెహ్రూ ఆగమనం

కైరో, ఏప్రిల్ 20: కామన్వెల్తు సమావేశంలో పాల్గొనడానికి లండనుపోవు చున్న పండిట్ జవహర్లాల్ నెహ్రూ, యివ్వాళ కైరో చేరారు.

"నాయకత్రయ నివేదికను శాసనసభ కాంగ్రెసు పార్టీ సభ్యులు (ఆంధ్రులు) [illegible] [illegible] తమ నిర్ణయము, [illegible] మదరాసు ప్రధానిని, భారత ప్రధానిని బారత గవర్నర్ జనరల్‌ను కోరుచున్నారు"

ప్రజాశాంతి రక్షణచట్టం డిటినన్యూలు

కారణాలులేక నిర్బంధించి యుంచడంపై చర్చ

చెన్నపట్నం, ఏప్రిల్ 19: మదరాసు అసెంబ్లీలో యీదినం సాయం 5 గంటల తరువాత రజాఖాన్‌గారు ప్రజాశాంతి రక్షణచట్టం నిర్బంధితులను ప్రభుత్వము జైళులో యుంచుటకు తగినైన కారణాలులేవనే విషయమై చర్చప్రారంభిస్తూ కమ్యూనిస్టుపార్టీకి చెందినవారిని యితరులను వారిమీద సరియైననేరములను మోపుటకు ఆధారములు లేకపోయినప్పటికి ఏదో మిషమీదపట్టి ప్రభుత్వం నిర్బంధించి యున్నదని నిరూపించిరి. చాలామంది డిటెనన్యూలమీద ప్రభుత్వమునకు ఎట్టినేర కారణములు లేకున్నవనే సంగతిని హైకోర్టు జడ్జీలు యిటీవల కొన్ని హేబియస్ కార్పస్ దరఖాస్తుల విచారణ సందర్భ...

నగరి ఫిర్కా రైతులకు అధిక సౌకర్యములు

అభివృద్ధి సంఘ సమావేశ తీర్మానాలు

నగరి, ఏప్రిల్ 16: ఫిర్కా అభివృద్ధి సంఘ సమావేశము శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను నేడిక్కడ జరిగెను. ఈ జిల్లా ప్రత్యేక అభివృద్ధి శాఖాధికారి సి. పి. ఆదికేశవులుగారు, యీ ఫిర్కాలో స్థాపింపబడిన సహకార సంఘాల అభివృద్ధిని గురించి వివరిస్తూ, నింద్ర గ్రామంలో ఆరోగ్య అభివృద్ధి సహకార సంఘమొకటి స్థాపించబడిందని తెలియజేశారు.

జిల్లా బోర్డువారి తరపున కొన్ని ఆబోతులనుకొని, యీ ఫిర్కాలోని గ్రామాలలో వదలి, గొప్పజాతి పశువులను అభివృద్ధి పరచుటకును ఒక ఎకరా లోపుభూమిగల బీద రైతులకు ఎరువు, వరి, సజ్జ, రాగి మొదలైన విత్తనాల ధాన్యమును వుచితంగా పంచిపెట్టుటకు రు 2000/- మంజూరు చేయుచును, రైతులకు ముఖ్యావసరములైన పనిముట్లను యీ సంఘం తరపున కొని, వారికి అవసరమైనప్పుడు అద్దెకు యిచ్చి సహాయపడుటకును, స్త్రీ జనోద్ధరణ కేంద్రములు స్థాపించుటకు రు. 500/- మంజూరు చేయుచును, తీర్మానించిరి.

తర్వాత ఫిర్కాలోని కొందరు రైతులు అధ్యక్షుని చెంతజేరి, తమ యిబ్బందులను తెలియపరచిరి.

ఈ ఫిర్కాలోని రేషన్ దుకాణాలకు కంట్రోలుగల యితర వస్తువులను విక్రయించుటకు, సహకారసంఘములవారికే ప్రత్యేకంగా లైసెన్సులను యివ్వబడునని సభానంతరం అధ్యక్షుడు వెల్లడించాడు.

(స్వ. వి.)

రెవెన్యూ శాఖ ప్రత్యేకోద్యోగి

హైదరాబాద్, ఏప్రిల్ 19: మెసూర ప్రభుత్వంలో ఆహార సప్లయి అసిస్టెంటు డైరక్టరుగాను, లాండు రికార్డు అసిస్టెంటు సూపర్నెంటుగాను పనిచేసి రిటైరయిన పి. ఎన్. కృష్ణస్వామి హైదరాబాద్ ప్రభుత్వ రెవెన్యూశాఖ ప్రత్యేకాధికారిగా నియమించ బడెను. ఈయన యీ ఉద్యోగంలో ఆరు నెలలవరకు ఉండును.

చెన్ననగరం జాయింటురాజధానిగా ఉండాలనికౌన్సిల్ అధ్యక్షుని సూచన

కేసరి ఉన్నతపాఠశాల వార్షికోత్సవ సందర్భంలో ఆంధ్రప్రముఖుల హెచ్చరిక

మదరాసు, ఏప్రిల్ 19: "మదరాసు ఆంధ్రులకుదక్కుతుందోదక్కదో తెలియకున్నది. ఈ విషయమై జరుగుచున్న గ్రంథము యావత్తు అందరికీ తెలిసిన విషయమే. ముమ్ముందు ఇట్టి వ్యవస్థల అవసరము ఎంతైననూ కలదు. మదరాసు యొక్క స్థితి ఏవిధముగ పరిణమించినను ఈ పట్టణములో ఇటువంటి సంస్థలను ఇంకనూ వుత్సాహముతో వృద్ధి చేయవలసిన కాలము వచ్చినది. ఇటువంటి సంస్థలను స్థాపించి వానిని పోషించుచున్న...

...వ్యవసభ్యులు శ్రద్ధవహించి నగరములో తెలుగు విద్యాబోధనాసౌకర్యములను పెంపొందించవలెనని సలహా ఇచ్చిరి. మదరాసు తమిళనాడులోవున్నా, తెలుగునాడులోవున్నా తెలుగువారు వారి పిల్లల విద్యాసౌకర్యములు గురించి శ్రద్ధవహించవలెననిరి.

శ్రీ డాక్టరు సర్ ఎస్. రాధాకృష్ణన్ డాక్టరు కేసరిగారి దానగుణవిశేషములుగురించి చెప్పి వారిపేరు ఈ విద్యాలయములద్వారా చిరస్థాయిగవుండుగాక...



చామకూర్ వ్రాసిన డాక్టర్ కేసరిగారి చిత్రపటము ఫోటో.

సర్ రాబర్టు

బొంబాయి, ఏప్రిల్ 18: సర్ రాబర్టు సతీసమేతులై నిన్న ఇచ్చటికివచ్చారు. సర్ రాబర్టు ఇప్పుడు ఇంగ్లండులోని గ్లాక్సో లేబరేటరీలకు, బొంబాయిలోని హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో లిమిటెడ్‌కు డైరెక్టరుగా ఉన్నారు. ఈ వ్యాపార సందర్భంలోనే ఇప్పుడీ దేశం వచ్చారు. సర్ రాబర్టు ఒకప్పుడు ఇండియన్ సివిల్ సర్వీసుసభ్యులు మొట్టమొదట 1920లో యిండియా వచ్చారు. వీరు విమానం నడపటంలో మిక్కిలి అభిరుచికలిగిన పైలటు ఈదేశంవదిలివెళ్ళేవరకు ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్బులో సభ్యులు.

1942వ సం॥లో బర్మాలో భారతదేశపు ఏజంటుగవుండి జపాన్‌వారు ఆదేశంపై దండెత్తివచ్చినప్పుడు కాందిశీకులను భూమార్గాన భారతదేశం చేర్పించటానికి తోడ్పడిరి. ఆపిమ్మట భారతప్రభుత్వపు ఆహారశాఖా కార్యదర్శిగను, 1947వ సం. పు తాత్కాలిక ప్రభుత్వంలో వైస్రాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిలుసభ్యులుగను నియమింపబడిరి. (ఒ. వి)

కమ్యూనిజమ్‌ను ప్రతిఘటించడానికి పసిఫిక్ సంధి

బ్రిస్బేన్, ఏప్రిల్ 19: ఆసియా, హిందూమహాసముద్ర ప్రాంతాలలో కమ్యూనిజమును దృఢంగా ప్రతిఘటించడంపై ప్రధానమంత్రుల సమావేశ సమయంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండు, ఇండియా, పాకిస్తాన్, బ్రిటను దేశాల యుద్ధ నిపుణులు చర్చలు జరుపుతారు. డొమినియన్ రక్షణశాఖల అధికారులు అతిసత్వరంగా లండన్ పిలిపించ బడడానికిదే కారణమని ఈ రోజున కొరియర్ మెయిల్ పత్రికలో చెప్పబడింది.

ఉత్తర అట్లాంటిక్ సంధి కనుబంధంగా పసిఫిక్ సంధి నిర్మింపబడాలని న్యూజిలాండుతో కలిసి ఆస్ట్రేలియా ప్రధాని, జోసెఫ్ ఛీఫ్లీగారు కూడా పోవగలరు. ఈ ప్రతిపాదన దక్షిణాఫ్రికా, భారతం, పాకిస్తానులచే బలపరచబడుతుందని తెలుస్తున్నది. ఏమైనా భారతం ఏదో ఒక పద్ధతిపై కామన్వెల్తులో ఉండిపోగలదనే విశ్వాసం కాన్‌బెర్రాలో అధికమౌతున్నది.

ఐర్ బ్రిటన్‌తోడి సంబంధాలను విచ్ఛిత్తి చేసుకొనడం ఇతర కామన్వెల్తు సభ్య దేశాలకు చెడు ఉదాహరణంగా పరిణమించినదని ఆస్ట్రేలియాలోని అధిప్రాయమై ఉన్నది. —గ్లోబ్

పీర్ ఇల్లాహీబక్ష్‌పై క్రిమినల్ ప్రాసిక్యూషన్

హైదరాబాదు (సింధు), ఏప్రిల్ 19: పీర్ ఇల్లాహీబక్ష్ సింధు ప్రధానిగా నున్నప్పుడు చేసిన కార్యాలకు ఆయనపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ జరపడానికి సింధు ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేయనున్నదన్న వార్తలను ఇల్లాహీబక్ష్‌గారు ఒక సందర్భంలో ధ్రువపరచారు. అయితే ఈ చర్య "తనపై వ్యక్తిగతంగా పగతీర్చుకొనడానికై ఉద్దేశింపబడినదని" ఆయన అన్నారు.

రేడియో కార్యక్రమాలు

వార్తల వేళలు, మీటర్లు

అఖిలిండియా రేడియోనుంచి రోజూ ఉదయం 7-0 గం. కు మధ్యాహ్నం 1-50 గం. కు సాయంకాలం 7-0 గం. కు తెలుగులోనూ, ఉదయం 8-0 గం. కు మధ్యాహ్నం 1-30 గం. కు సాయంకాలం 6-0 గం. కు రాత్రి 9-0 గం. కు ఇంగ్లీషులోనూ వార్తలు, ప్రసారం చేస్తారు. ఈ వార్తలను 211.3, 31.23,ు 67.1 మీటర్లలో వినవచ్చు.

ప్రతిరోజూ ఉదయం 8-15 మధ్యాహ్నం 1-40కి మదరాసు (1) లోనూ, మధ్యాహ్నం 2-45 మదరాసు (2) లోనూ, సాయంత్రం 7-30 విజయవాడలోనూ ఫిలింపాటలు మొదలైనవి ప్రసారంచేస్తారు.

సాయంత్రం 6-10 మదరాసు, విజయవాడ రెండు కేంద్రాలనుంచీ స్థానిక వార్తలు, ధరలువగైరా ప్రకటిస్తారు.

సంగీతాది కాలక్షేపాలూ, ప్రసంగాలూ మొదలైనవి

...నుంచి గ్రామస్థుల కార్యక్రమం. మదరాస్‌నుంచి రిలే. 7-45 'విపరీత మానసిక ప్రకృతులు' అనే శీర్షికను 'ఇంకొకరిజోలి నా కెందుకు' గురించి ప్రసంగం. రాత్రి 8-0 నారాయణరావు వీణ. 8-30 శేషమ్మ గాత్రం. 9-15 వి. వి. రమణయ్య భాగవతార్ చే 'కుమారసంభవం' హరికథ.

నెహ్రూ లండన్ ప్రయాణం

[1 వ పేజీ తరువాయి]

మనదేశ వ్యవహార గాథ అతి వేగంగా ముందంజ వేసినది. ప్రపంచ చరిత్ర చక్రమింకను గిర్రున తిరుగుచునే యున్నది. అనేక సంఘర్షణలతో క్రిందు మీదగుచునే యున్నది. స్వతంత్ర భారతదేశము ధైర్యముగా ముందు చూపు చూచుచున్నది. అనేక అపాయములు దాటి గట్టెక్కితిమి. అందువల్ల రాగల కాలములోకూడా మనకు శుభము చేకూరకలదనెడి ధైర్యము కలుగుచున్నది.

భవిష్యత్ప్రపంచ వ్యవహార రంగములో భారతదేశము చాలా ముఖ్యమైన పాత్రవహించ వలసియున్నది. అయితే, ఇది వరలో మనము ఏ ఉన్నతాదర్శములచే...

...తంత్రములందు నీతితో నిమిత్తము లేదని నేను చెప్పినట్లుగా ఒక లండను వార్తాపత్రిక పొరబాటుగా వార్తనొకటి ప్రకటించెను. కాని, నేను ఎప్పుడూ గట్టిగా వాదిస్తూ ఉండే విషయమేమనగా, స్వదేశాంగవ్యవహారాలలోగాని, విదేశాంగ వ్యవహారములలోగాని నీతి నియమనిరతి లేకపోయినట్లయితే అట్టి దేశము అట్టి జాతి అనేక అనర్థములను పొందును. తత్ఫలంగా ప్రపంచానికి కూడ అనర్థములు వాటిల్లును.

ఏది ఎట్లా జరినప్పటికీ, భారతదేశము మాత్రము నీతికివిరుద్ధముగా వ్యవహరించదు. తాత్కాలికంగా అవినీతి అక్కరకు వచ్చినట్లుగా కన్పించినప్పటికి అట్టి అవినీతికి భారతదేశము ఒడిగట్టదు. ప్రస్తుతము ఇంతటితో విరమించెదను. సెలవు. ఒక గొప్పజాతి తరఫున ప్రతినిధిగా నేను పోవుచున్నాను జైహింద్.

జవహరులాలుగారికి జయము కలుగవలెనని పత్రికా ప్రతినిధులు అభినందించిరి. వారందరితో నెహ్రూగారు చేతులు కలిపి అభినందన మాచరించిరి.

జుహూరేవులో నెహ్రూ స్నానం

బొంబాయి, ఏప్రిల్ 19: నిరంతరం పరిపాలనా నిర్వహణ కార్యములలో మునిగితేలుచుండే భారతప్రధాని జవహర్లాల్ నెహ్రూ లండనుకు వెళ్లుచు బొంబాయిలో ఆగిన 12గంటల వ్యవధిలోను, బొంబాయికి 10మైళ్లు ఉత్తరంగాఉన్న జుహూ సముద్ర స్నానాలరేవులోదిగి చాలసేపు ఈదులాడుతూ గడిపెను. ఈ జలవిహారానంతరం తనకుచాలా తేలిగ్గా, హాయిగాఉన్నట్లు ఆయన చెప్పెను.

బొంబైనుంచి ప్రయాణం

బొంబై, ఏప్రిల్ 19: భారతప్రధాని నెహ్రూ ఈ రాత్రి 11-50 గంటలకు ...

కాశ్మీర్‌లో యుద్ధవిరమణను భారతదేశమే ఉల్లంఘించినదట

పాకిస్థాన్ అసత్యారోపణ

కరాచీ, ఏప్రిల్ 19: కాశ్మీరులో యుద్ధ విరమణాన్ని ఉభయ అధినివేశాలు చేసుకున్న ఒప్పందం ఇండియా ఉల్లంఘించిందని ఆరోపణ చేస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. ...

...అక్కడ పాకిస్తాన్ సేనలేవీ లేవు. ఈ విషయాన్ని గురించి విచారిస్తున్న ఐక్యరాజ్య సమితి పరిశీలకులు పాకిస్తాన్‌కు యింతవరకు కేవిధమైన రిపోర్టు పంపలేదు.

...లతో మనము వదులుకున్నామనేమాట పుంతకూడదు. బొంబాయివలనే మదరాసునుకూడ ప్రత్యేకరాష్ట్రముగ చేయవలెను"

శ్రీ పి. సత్యనారాయణరావుగారు మాట్లాడుచు ఆంధ్రనాయకులలో విభేదము వలన ఆంధ్రులకు నేను ఈగతిపట్టినదనియు, విద్య, వస్త్రము, అన్నము కూర్చిన సమస్యలు పరిష్కారమగువరకు ఆంధ్రరాష్ట్రమే అక్కరలేదనిరి.

అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజుగారు అంత్యోపన్యాసము గావించుచు మదరాసునగరము సర్కారు, రాయలసీమలకు సుందెకాయవంటిది. మదరాసు వదులుకుంటే రాయలసీమవాసులకు అనేక...

మద్రాస్‌కు మేజర్ జనరల్ చౌదరీ రాక

[1 వ పేజీ తరువాయి]

...కూడా ఆయన వివరించెను.

ప్రస్తుతం సెలవులోనున్న హైదరాబాదు పోలీసు ఇన్స్పెక్టరు జనరల్ భవనములో మేజర్ జనరల్ చౌధురి, డి. బాష్టే అతిథులుగా నుండును.

లారీకిందపడి బాలికమరణం

గుంటూరు, ఏప్రిల్ 17: ఈ రోజు ఉదయం సుమారు 7 గంటలకు బ్రాడీపేట 1 వ లైను 12 వ అడ్డరోడ్డువద్ద ఒక చిన్నపిల్ల బయటకు కూర్చొనివుండగా, ఆ రోడ్డున పోతూవున్న లారీ ఒకటి ఆ పిల్లమీదుగా పోయెను. తల, భుజముల మీదుగా ఒక చక్రము పోయినందువల్ల వెంటనే పిల్ల ప్రాణం పోయింది.

పిల్ల వయస్సు నాలుగు సంవత్సరములు. ...

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 20:

వేరుసెనగ: (531 పా 1-కి ఎక్కువ కోస్తాగిడ్డంగులు) మెషీన్ (సేల్సుటాక్సుతో సహా) బజారు(కొత్తది) రు. 170-0-0

వేరుసెనగనూనె ఎక్సుపెల్లర్ (గ్యారంటీ) (సేల్సుటాక్సుతో సహా) రు. 340-0-0

ఆముదం బజారుడెలివరీ ఎక్స్‌పెల్లర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది మొదటి రకం రు. 350-0-0

టెంకాయనూనె (39 పౌను గల డబ్బా) ఒకటికి రు. 32-8-9

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 74-0-0 స్టెర్లింగ్ బంగారు తులం 114-14-0 మూసబంగారు 118-0-0 సీమవెండి తులం 100-కి (రెడీ) 181-0-0 వెండి తులం 1 కి 1-13-6.

పంచదార

"కాన్పూరు" (2 అందరు) రు 90-2-9

అనకాపలి " (2 అంవరు) 89-0-0

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఏప్రిల్ 19.

మే వాయిదా ధరలు

నేటి	ప్రారంభం	వెల	32.08
	నిన్న		32.09
,,	ముగింపు	వెల	32.19
	నిన్న		32 01

న్యాయపరిపాలన శాఖల విభజన సులభంకాదు

ఇండియా ప్రధాన న్యాయమూర్తి సూచన

మదరాసు, ఏప్రిల్ 17: న్యాయపరిపాలన న్యాయనిర్వహణశాఖలు విభజన అగుపడినంత సులభంకాదని ఇండియా ప్రధాన న్యాయమూర్తి సర్ హిరాలాలు జె. కనియాగారు నేడు, గౌరవ మేజస్ట్రేటుల సంఘంవారు, రాజాజీహాలులో నొసంగిన సన్మానానికి బదులు చెప్పుచు నుడివిరి.

దక్షిణఇండియా గౌరవ మేజస్ట్రేటుల సంఘంతరఫున చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు కె. రామస్వామి గౌండరుగారు స్వాగతోపన్యాసము నొసంగిరి. మదరాసు హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రి పరమేశ్వరనుగారు తదితర పెద్దలు సభకు వచ్చియుండిరి.

సర్ కనియాగారు గౌరవ మేజస్ట్రేటులు తమ స్వంతపనులు మానుకొని గౌరవ మేజస్ట్రేటులుగా పనిచేయుచు ప్రభుత్వానికి తోడ్పడుచున్నందుకు కొనియాడిరి. భయము మొగమాటములేక వారు న్యాయమును తీర్పులు చెప్పుటకు పేర్వడిరి. ఎగ్జిక్యూటివు ఉద్యోగులుకూడ అట్లు చేయరా అని అడుగవచ్చు. ఉద్యోగులందరు న్యాయబుద్ధిలేనివారని వీలులేదు. అని కనియాగ రభిప్రాయపడిరి.

"మేజస్ట్రేటులకు న్యాయమూర్తుల కెవ్వరికిలేని అధికారాలున్నాయని సాధారణంగా ప్రజలెరుంగరు. మేజస్ట్రేటు వెంటనే ఎవరినైనా అరెస్టు చేయగలడు. నేను చేయలేను. (నవ్వు) కనుక నే అట్టి అరెస్టులు చేయునపుడు, ఉరిశిక్షలు వేయునపుడు, మేజస్ట్రేటులు తమబాధ్యతను పూర్తిగ గుర్తించి చేయవలెను. గౌరవ మేజస్ట్రేటులకు న్యాయమునందు గల అభిమానం తప్ప యింకో ఆశ ఏమిలేదు. కనుక వారియందు ప్రజల కెక్కువ విశ్వాసం గలదు.

"మన న్యాయశాస్త్రములు దేశ భాష రాని న్యాయమూర్తు లున్నపుడు వారి కనుకూలంగా నుండుటకై తయారు చేయబడినవి. వాటిని సులభంగా నుంచుటకు మార్పు చేయవలసియుండును. సంఘంలో మార్పులకు అనుగుణ్యంగా న్యాయచట్టములుకూడ మార్పుచేయబడు చుండును. అట్టి సందర్భమున మీసంఘం వారి సూచనలుకూడా ఆలోచింపబడును" అని సర్ కనియాగారు జెలిపెను. సంఘ కార్యదర్శి ఆర్. ఆర్. దళవాయిగారు వందనములర్పించుటతో సభముగిసెను.

బుర్రకథలపోటీలు

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 17: తూర్పుగోదావరిజిల్లా యువజనకాంగ్రెస్ వారు మే 15, 16, 17 తేదీలలో, కోరుకొండలో బుర్రకథలపోటీలు జరుపనున్నారు. ఈ పోటీలలో ఆ జిల్లా వారు పాల్గొనవచ్చును. వివరాలకు తూ. గో. జి. యు. కాం. కార్యదర్శిపేర రాజమహేంద్రవరం వ్రాయవలెను.

వీ. ఆ. పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవము

యల్లాప్రగడ సుబ్బారావుగారి చిత్రపటావిష్కారం

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 15: వీరేశలింగ ఆస్తికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవము నిన్న శ్రీ దంతాల రామయ్యనాయుడు (డివిజనల్ ఇనస్పెక్టరు)గారి అధ్యక్షతను జరిగెను. ఉదయం జరిగిన సమావేశంలో నూతన సంవత్సరమునకు అధ్యక్షులుగా దంతాల రామయ్యనాయుడు, ఉపాధ్యక్షులుగా పాలకోడేటి సూర్యప్రకాశరావు కార్యదర్శులుగా డి. సి. హెచ్. రాజారావు, కె. యల్. నరసింహారావుగార్లు యెన్నుకొనబడిరి. సాయంత్రం జరిగిన సభలో చోడపాటి శివరామకవిగారు మాతృభూమికి, వారణాసి పద్మనాభంగారు పాఠశాలకు, వందనములు సమర్పించుచూ మాట్లాడినపిదప ప్రస్తుత విద్యార్థులను అభినందించుచూ పాలకోడేటి సూర్యప్రకాశరావుగా రుపన్యసించిరి.

స్కూలు ప్రధానోపాధ్యాయులు అవధి శంకరరావుగారు ప్రసంగించుచూ పాఠశాలలో జరిగెడి కార్యకలాపములను వివరించిరి. జయంతి గంగన్న, జె. కృష్ణమూర్తి ప్రభృతులు పంపిన సందేశములను కార్యదర్శి బి. రాధాకృష్ణగారు చదివినపిమ్మట ప్రసిద్ధ శాస్త్రవేత్త, యీ పాఠశాల పూర్వవిద్యార్థి, స్వర్గీయ శ్రీ యల్లాప్రగడ సుబ్బారావుగారి తైలచిత్రమును పాఠశాలలో శ్రీ రామయ్య నాయుడుగారు ఆవిష్కరించి సుబ్బారావుగారి జీవిత విశేషములను వివరించిరి.

పిమ్మట పూర్వ విద్యార్థి సంఘంవారు యిదివఱలో యీ పాఠశాల వ్యాయామ అధ్యాపకుడుగానున్న ఆర్. గొపిపతి గార్ని మాటపదకోర్లతోను నూతన వస్త్రములతోను సత్కరించిరి.

అధ్యక్షులు ఉపసంహారోపన్యాసములో పాఠశాల నిర్వహణను గురించి మాటాడి వీరేశలింగసంస్థలకు పాతిక వేల రూపాయలు విరాళమిచ్చిన నిజాంపవాబును అభినందించిరి. కె. కామేశ్వరరావుగారి వందనములతో సభ సమాప్తి నొందెను

కర్నాటక కాంగ్రెస్ సేవాదళ ప్రదర్శనం

హుబ్లి, ఏప్రిల్ 18: బిజపూర్ జిల్లా బగాల్కోటలో యీనెల 27, 28 లలో జరుగనున్న కర్నాటక కాంగ్రెస్ సేవాదళ ప్రదర్శనమునకు భారతరాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరుపును. హిందూస్థాన్ సేవాదళ స్థాపకుడు ఎన్. ఎస్. హార్డీకర్ దీనికి అధ్యక్షత వహించును.

'భోప్రా కమిటీనివేదిక నమలుచేయరాదు'

పాలకొండతాలూకా ఆయుర్వేద సంఘతీర్మానాలు

పాలకొండ, ఏప్రిల్ 16: ఈతాలూకా ఆయుర్వేద వైద్యసంఘసభ మొన్న నిచ్చట ఆయుర్వేదాచార్య, వేదాల తిరుమల వేంకటరామానుజస్వామిగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ రాజవైద్య అల్లెన సూర్యప్రకాశరావుగారు సభాప్రారంభ మొనర్చుచు ప్రస్తుతము ఆయుర్వేదవైద్యులు ప్రభుత్వమువారి ఉద్దేశ్యములు సమగ్రముగా నన్నంతవరకు కర్తవ్యమును నిర్ణయించుకొని కార్యక్రమములు జరుపవలెనని చెప్పిరి. అధ్యక్షులు ఆయుర్వేదాభ్యున్నతికి కేంద్రప్రభుత్వముచే నియోగింపబడిన భోప్రాకమిటీ ప్రణాళిక ఉద్దేశ్యములు, ప్రస్తుతము భారతజాతీయ ప్రభుత్వము ఆయుర్వేదమునకు ఏరీతిగా సహాయముచేయుటకు పూనుకొన్నది, ఆ వివరములు, ఆయుర్వేదవైద్యులు ఏ రీతిగా నడువవలసిన ఆవశ్యకత, ఆయుర్వేదమునకు శ్రీ ప్రభుత్వమువారు చేయుచున్న అపకారములు, ఆయుర్వేదవైద్యము, శాస్త్రము, దానిప్రాశస్త్యము ఉపన్యసించిరి.

ప్రకాశ చంద్రశేఖరపతిగారు పాశ్చాత్య ఆయుర్వేద వైద్యవిధానములు ఏకముఖముగా అతుకబడవు అనే విషయమునుగూర్చి మాట్లాడిన తరువాత, ఆయుర్వేదాభివృద్ధికి భంగకరముగానున్న భోప్రాకమిటీ నివేదక అమలుపరచరాదనియు అప వారి ష్టములపై నిషేధము తొలగింపవలెననియు రిజష్టరుకాని దేశీయవైద్యులను త్వరలో రిజష్టరు చేయవలసినదిగా శ్రీ ప్రభుత్వము వారిని కోరుచు తీర్మానించిరి. దామోదరరావుగారి అభివందనములతో సభముగిసెను.

చెన్నరాష్ట్ర అభివృద్ధి రు. 500 కోట్లు ప్రణాళిక

తిరువారూర్, ఏప్రిల్ 17: మద్రాసు రాష్ట్రమును సర్వతోముఖంగా అభివృద్ధి చేయుటకు మద్రాసు ప్రభుత్వపు ఆర్థిక సలహాదారు డా॥ బి. నటరాజన్ నేడిక్కడ జరిగిన తమిళమహోత్సవపు ఆర్థిక విభాగములో మాట్లాడుచు, ఒక 10-ఏండ్ల పథకమును వివరించెను. ఈ పథకములో 500 కోట్ల రూ ఖర్చు ప్రతిపాదింపబడినది.

డా॥ నటరాజన్ సూచించిన పథకము రెండు పంచవర్ష ప్రణాళికలుగా విభజింపబడెను. 10 ఏండ్లు ముగియునప్పటికి, ప్రతి వయోజనునికి 19 ఔన్సుల ఆహారము లభింపగలదని, ప్రస్తుత సంవత్సరపు 1870 కోట్ల జాతీయ ఆదాయము అప్పటికి 2745 కోట్ల రూ. కు పెరిగి ప్రస్తుతం తలకి 254 రు. ఆదాయమవస్తే అప్పటికది 465 రు. కాగలదని ఈపథకములో సూచింపబడెను.

పథకమందలి 500 కోట్ల రూ. లలో 340 కోట్లు విదేశీపెట్టుబడి, 160 కోట్లు స్వదేశీపెట్టుబడి ఉండును. మొదటి పంచవర్ష ప్రణాళికలో 10 కోట్ల రూ. ఖర్చుపట్టే చిన్నచిన్న నీటిపారుదల సౌకర్యములు, 4 లక్షల ఎకరాలకు మికి నీటికి సరఫరా చేసేటందుకై చెరువుల మరమ్మతు, ఏటా దికి లక్షటన్నుల చొప్పున శాస్త్రీయఎరువుల వినియోగము, 5 లక్షల ఎకరాలను సాగుచేయగల తుంగభద్ర, దిగువ భవానీనదుల ప్రాజెక్టులను 25 కోట్ల రూ. పెట్టుబడితో నిర్మించుట, మంచిరకపు విత్తనములను, ఎరువులను కర్షకుల కందజేయుట, మున్నగునవి ముఖ్యకార్యములుగా ప్రతిపాదింపబడినవి.

మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తికాగానే రాష్ట్రమందలి ప్రతివయోజనునికి రోజుకు 16 ఔన్సుల ఆహారము లభించును. ఆహార దిగుమతులపై 25 లేక 30 కోట్లరూ. వ్యయంకూడా ఆదా అగును. చేపలపరిశ్రమాభివృద్ధికి 3 కోట్లరూ. ఖర్చు అగును. జలపాత విద్యుచ్ఛక్తి, ప్రధానరహదారీల కార్యక్రమమునకు 30 కోట్లరూ. వ్యయమగును. ఇదివరకే అనుమతింపబడిన పెద్ద పరిశ్రమల అభివృద్ధికి 80 కోట్ల రూ. లగును. ప్రాథమికవిద్య, ఆరోగ్యకార్యక్రమములకు 66 కోట్లగును.

రెండవ పంచవర్ష ప్రణాళికలో, రామపాదసాగర్, కృష్ణ-పెన్నార్ ప్రాజెక్టుల నిర్మాణము సూచింపబడినది. దీనికి మొదటి ప్రణాళికలోని 150 కోట్ల రూ. కాక మరొక 125 కోట్ల రూ. ఖర్చు కాగలదు. సేలంలో 40 కోట్ల రూ. లతో ఇనుము, ఉక్కు పరిశ్రమ నిర్మింపబడవలెను.

రెండవ 5 ఏండ్లుకూడ ముగియగనే ప్రతివానికి యుద్ధానూర్వమువలె రోజుకు 19 ఔన్సుల ఆహారము లభించును.

వ్యాపార పంటల నభివృద్ధి చేయుటకు 25½ లక్షల ఎకరములు కేటాయింపబడును. స్థానికోపయోగమునకు పనిపోగా మిగిలిన హాగాకు యెగుమతులవలన ఏటాదికి 30 కోట్ల రూ. రాబడి లభించును.

డా॥ నటరాజన్ సూచించిన పథకపు వ్యయమును ప్రభుత్వము పూర్తిగా భరింపవలెనని కాక కొంతభాగము విదేశీయుల పెట్టుబడిల్ల మరికొంత స్వదేశీయుల పెట్టుబడిల్ల కొనసాగింపబడవలెనని ప్రతిపాదింపబడెను.

ప్రభుత్వ పారిశ్రామిక విధానము

ప్రభుత్వ ఉద్యోగి ఉపన్యాసముపై అసెంబ్లీలో చర్చ

మదరాసు, ఏప్రిల్ 19: పరిశ్రమల సెక్రెటరీ శ్రీ టి. యం. యస్. మణి, ఐ. సి. యస్., మదరాసు వై. యం. సి. ఏ లో మార్చి 24న "మదరాసుప్రభుత్వ పారిశ్రామిక విధానము" గురించి ఉపన్యసించిరి. కేంద్రప్రభుత్వమువారు స్థాపించనున్న ఇనుము, ఉక్కు కర్మాగారము బళ్లారిజిల్లా హొసపేటలో స్థాపించబడునని వారు ఉపన్యాసములో చెప్పియుండలేదు. ఇనుము, ఉక్కు కర్మాగారమును ఎక్కడ ఏర్పరచవలెనను విషయమై ఇండియాప్రభుత్వము ఇంకనూ నిర్ణయించలేదని శ్రీ పి. కందస్వామి ప్రశ్నకు పరిశ్రమలమంత్రి శ్రీ వి. సీతారామరెడ్డిగారు జవాబు ఇచ్చిరి.

ఉపప్రశ్నకు సమాధాన మిచ్చుచు ఉపన్యాసము లిచ్చే అధికారము ఒక్క గౌరవసభ్యులకే గాక ఇతరులకుకూడ కలదనిరి.

మరొకసభ్యుని ప్రశ్నకు సమాధానముగ ఇనుము ఉక్కు కర్మాగార నిర్మాణమునకు స్థలపరిశీలన నిమిత్తము ఇండియా ప్రభుత్వమువారి ద్వారావచ్చిన ప్రవీణులకు చెన్నరాజధానిలో కర్మాగార నిర్మాణమునకుగల సౌకర్యములను ప్రభుత్వము తెలిపినదనిరి.

కేంద్రప్రభుత్వముతో సంబంధము లేకుండా రాష్ట్రములోని ఖనిజమును వినియోగించుటకు రాష్ట్రప్రభుత్వము పూనుకొనరాదా అను ప్రశ్నకు మంత్రిగారు ఈ విషయములో ప్రయివేటు సంస్థల సహాయము తీసుకొనుటకు వీలులేదు, రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించగల్గిన పూనుకొనవచ్చని సమాధాన మిచ్చిరి.

త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్‌పై రాళ్లు విసురుట

ఫిబ్రవరి 7 వ తేదీన త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్‌పై సైదాపేట, సెంటుథామస్ మౌంటుమధ్య రాళ్లు రువ్వబడినవి. దుండగీండ్రు చిక్కలేదు అని శ్రీ యస్. నాగప్ప ప్రశ్నకు పబ్లిక్‌వర్క్సు మంత్రి జవాబు ఇచ్చిరి.

ఉపప్రశ్నలకు సమాధాన మిచ్చుచు ఆ రైలులో ప్రయాణము చేయుచున్న డాక్టర్ సుబ్బరాయన్‌కి కొంచెముగ గాయమైనది. ఎంత ప్రయత్నించినను దుండగీండ్రజాడ తెలియలేదనిరి.

ఈరాళ్ళు రువ్వడికి మంత్రివర్గ నిర్మాణమునకు సంబంధమేమైనా వున్నదా యని అబ్దుల్‌సలాంగారడిగిరి. ఈ ప్రశ్నకు సమాధానములేదు."

గృహనిర్మాణమునకు అడ్వాన్సులు

గృహ నిర్మాణమునకు వడ్డీలేకుండా తక్కువజీత ప్రభుత్వోద్యోగులకు అడ్వాన్సు ఇచ్చే సంకల్పము ప్రభుత్వమునకు లేదని మద్యనిషేధ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అబ్దుల్ సలాంసాహెబ్ ప్రశ్నకు జవాబుగ తెలిపిరి.

చెన్నరాజధానిలో మొగనర్సులు

మదరాసు, ఏప్రిల్ 19: చెన్నరాజధానిలో గవర్నమెంటుక్రింద శిక్షణ పొందినవారు 179, ప్రయివేటుగ శిక్షణ పొందినవారు 385 మొత్తము 564 మొగనర్సులు వున్నారనియు; 95 మంది శిక్షణ పొందుచున్నారనియు శ్రీ బి. యస్. మూర్తి ప్రశ్నకు సమాధానముగ ఆరోగ్య మంత్రి శ్రీ ఎ. బి. షెట్టి తెలిపిరి.

సలాం: ఇతరరాష్ట్రములలో ఎక్కడా లేని కొత్తపద్ధతి యిక్కడ యెందుకు కావలసి వచ్చెను.

మంత్రి: పిచ్చి ఆస్పత్రులలో, సుఖ సంకటవార్డులలో పనికి మొగనర్సులు ఉపయుక్తముగ వుండెదరు.

మంత్రుల ప్రయాణ బత్తాలు

శ్రీ జన్నెలకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు జవాబు యిచ్చుచు ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు 1948 ఏప్రియల్ నుండి 1949 ఫిబ్రవరి వరకు మదరాసు ప్రభుత్వ మంత్రులు 12 గురికి సంబంధించిన ప్రయాణ ఖర్చుల వివరములు అందజేసి మంత్రులు స్వంతకారులలోగాని అధికారుల (కార్సు) లోగాని ప్రయాణము చేయునప్పుడు మైలుకు ఎనిమిది అణాలు తీసుకొనవచ్చును అని తెలిపిరి.

శ్రీ జన్నెలకంటి రాఘవయ్యగారు మంత్రులు సంచారములో కలెక్టరు కారులో వెళ్లినప్పుడు కలెక్టరు, మంత్రి కూడ మైలేజిఛార్జి చేయుట జరుగుచున్నదని అకౌంటెంటు జనరల్ అభ్యంతరమేమైనా చేసిరా అని అడిగిరి.

అటువంటిది ఏమీ తనకు తెలియదనియు అమలులోవున్న సూత్రప్రకారము మంత్రులు ప్రయాణఖర్చులు తీసుకొనుచున్నారని మంత్రిగారు చెప్పిరి.

మంత్రుల పర్యటన వ్యయ వివరాలు

1948-49 సం॥లో మంత్రుల ప్రయాణ ఖర్చుల వివరములు యీ దిగువరీతిని నేడు శాసనసభలో తెలిపిరి:

గా॥ హరిజనమంత్రి	రూ. 9475
వ్యవసాయమంత్రి	8315
రివెన్యూమంత్రి	7665
పరిశ్రమలమంత్రి	7531
స్థానిక శాఖమంత్రి	7292
విద్యామంత్రి	7269
ఫిర్కా డెవలపుమెంటుమంత్రి	7189
పబ్లికువర్క్సుమంత్రి	5937
ఆరోగ్యశాఖమంత్రి	4942
ఆర్థికమంత్రి	4691
ఆహారశాఖమంత్రి	4276
ప్రధానమంత్రి	1991

కౌలు స్థలములలో గృహనిర్మాణము

అద్దెస్థలములలో గృహనిర్మాణమునకు ప్రభుత్వఋణములు ఇచ్చుటకు వీలగునట్లు గృహనిర్మాణ సంఘములకు ప్రభుత్వ ఋణములు మంజూరుకు సంబంధించిన నియమములు సవరణచేయబడినవని మద్యనిషేధమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మహమ్మదు అబ్దుల్ సలాంసాహెబ్ ప్రశ్నకు జవాబు ఇచ్చిరి.

శ్రీ నాగప్ప: బీదవారికి ఉపయోగించకుండా వున్నాయి?

మంత్రి: బీదవారికని భాగ్యవంతులకని వేరువేరునియమములు లేవు.

ధాన్యసేకరణోద్యోగులకు గాయాలు

ఈరోడ్డు తాలూకా పాలతొలుపు గ్రామంలో ధాన్యసేకరణోద్యోగులను కొట్టిన సందర్భంలో 41 మందిని అరెస్టు చేసినారనియు, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు ఫిర్కా సప్లయి ఆఫీసరు, హోల్‌సేల్ ఏజెంటు గాయపడినారనియు, మొత్తం 41 మంది గాయపడినారనియు ఛార్జీషీటు 41 మందిపై దాఖలు చేయబడెననియు, ఆహారమంత్రి డా॥ రాజన్‌గారు ఈశ్వరన్ గారికి సమాధానంగా చెప్పిరి. అధికారుల జులుం సంగతి తనకు ఏమియు వార్త రాలేదనిరి. ఉద్యోగులకు పరిహార మేమైనా ఇప్పించెదరా అనగా కేసు కోర్టులో ఉన్నదనిరి.

మోటార్ల ధరలు

కంట్రోలు ధరలకన్న హెచ్చుధరలకు మోటారు వ్యాపారస్థులు మోటార్లు అమ్ముచున్నారని తెలిసి అట్టి వారిపై ప్రాసిక్యూషను పెట్టబడినదని ఇస్మాయిల్ గారికి రవాణా మంత్రి సమాధానమిచ్చిరి.

లిటిగేషను

కొంత మొత్తానికి లోబడి కోర్టుఫీసు తగ్గించబడెనని కోర్టులమంత్రి నాగప్పగారికి సమాధానమిచ్చిరి. పంచాయితీలు చిన్న కేసుల తీర్పుచేస్తే లిటిగేషను తగ్గదా అని నాగప్పగారడుగగా అది నాగప్పగారి అభిప్రాయమని మంత్రిగారనిరి. లిటిగేషను తగ్గించుటకేమి చేసిరని సలాంగారడుగగా కోర్టులు లిటిగేషను తీర్చుటకున్న వనిరి. న్యాయతీర్మానము స్థానికమై, చౌకయై, శీఘ్రమై ఉండవలెనని రాష్ట్రపతి తెలిపిన దానిపై ప్రభుత్వము వారేమి చర్యగైకొన్నారని అడుగగా యింతవరకు ఏమియు తీసుకొనలేదని మంత్రిగారనిరి.

ఆర్థికమంత్రి పర్యటన

చెన్నపట్నం, ఏప్రిల్ 19: ఆర్థిక మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు ఎర్నాకుళం కొచ్చిన్ తిరువాంకూరు ప్రాంతీయులకు రాబోవునెల 1 వ తేదీని చెన్నపురినుండి బయల్దేరివెళ్ళి తిరిగి 7 వ తేదీ చెన్నపట్నం చేరుకుంటారు. ఈ ప్రాంతాలలో రవాణాసౌకర్యాల విషయము, తిరువాంకూరులో వయోజనవోటింగ్ విధానము, కొచ్చిన్‌లో అమ్మకొలపన్ను సంగతి సందర్భములను యీ పర్యటనలో మంత్రిగారు గమనించెదరు.

అదృష్టపు బస్సు టికెట్లుకు బహుమతి


ప్రతిరోజు రూ 50 బట్వాడా చేయు ఆలోచనలు

చెన్నపట్నం, ఏప్రిల్ 19: చెన్నపట్నములో ప్రభుత్వ బస్సులందు రోజుకు దాదాపు 185000 మంది ప్రయాణికులు ప్రయాణము చేయుచున్నారు. ప్రయాణికులు చెల్లించే ఛార్జీలకు వారు తప్పక టిక్కెట్లు పొందుచుండవలెనన్ భావమును వారికికల్పించే ఉద్దేశ్యముతో రోజూ అమ్మబడే బస్సు టిక్కెట్లలో ఒకదానికో రెంటికో అదృష్టపు బహుమతి రూ 50 వరకు ఒక స్కీము ఆలోచనలో నున్నట్లు తెలియుచున్నది. ప్రతిరోజూ యీ అదృష్టపు టిక్కెటును ఏ విధముగా నిర్ణయించవలెనన్ సంగతిగాని పై బహుమతి మొత్తము ఒకరికే యిచ్చేదా లేక రెండు బహుమతులుగా యిచ్చేదా నన్ సంగతిగాని యింకా నిశ్చయము కాలేదు. ఈ సూచన ట్రాన్స్‌పోర్టు సలహాసంఘము ఆలోచనకు నివేదింపబడునని తెలియుచున్నది.

సత్వరాంధ్రరాష్ట్ర నిర్మాణం

శాసన సభ్యులతో రాష్ట్రపతి చర్చ

హైద్రాబాద్ ఆంధ్ర రాజధాని అయ్యే సూచనలు



చెన్నపట్నం, ఏప్రిల్ 19 : ఆంధ్రరాష్ట్రము తక్షణమే నిర్మాణం కావాలంటే ఆంధ్రులు ఎట్టి అరమరయులేక చెన్నపట్నంపై తమకు గల సర్వహక్కులు త్యజింపవలసిందిగా నాయకత్రయ నివేదిక అంతర్యము. విస్పష్టమైన అర్థముఅనికూడ దూఢిగా తెలుస్తోంది.

పరస్పర నిరుద్ధమైన కోర్కెలుగల ఆంధ్రులు తమిళులు, కన్నడులు, కేరళులు రాష్ట్రవిభజనకు అంగీకరింపవలసిందని నాయకత్రయం వారు పెట్టిన షరతు హిరణ్యాక్షవరమైనందున, చెన్నపట్నంపై హక్కు వదులుకుంటేనేగాని ఆంధ్రరాష్ట్రం యిప్పుడు వచ్చే ఎత్తు లేనందున హైద్రాబాద్ ఆంధ్ర రాజధానినగరంఅయ్యే అవకాశాలు ఎక్కువగా కనుపిస్తున్నందున, ఆంధ్ర నాయకులు చెన్నపట్నంపై హక్కు వదలుకోటానికి అంగీకరించ తీర్మానించారనికూడ తెలియుచున్నది.

రాష్ట్రపతి రేపు ఆంధ్ర శాసనసభ్యులను ఎల్లుండి సర్వ కాంగ్రెసు శాసనసభ్యులను భాషారాష్ట్రనిర్మాణ సందర్భమున కలుసుకొనెదరు.

చెన్నపట్నంగూర్చి మొండిపట్టుపట్టినందువల్లనే 11 ఏండ్ల క్రితమే రావలసిన ఆంధ్ర రాష్ట్రం రాకుండా పోయిందని యిప్పుడు చెన్నపట్నం మీద హక్కు వదలుకొంటేనేగాని మరి 10 ఏండ్లకు గూడ రాష్ట్రం తెలుగువాళ్ళకు వచ్చే సూచనలు కనుపించ నందున ఆంధ్ర నాయకులు యావదాంధ్రదేశ క్షేమ సౌభాగ్య సంపదలు దృష్టిలో పెట్టుకొని, నాయకత్రయ నివేదికను తామంగీకరించి, యితర భాషా ప్రాంతముల వారి సమ్మతిని కూడ చేకొనుటకు యత్నములు చేయుచున్నారు. రేపు సాయంకాలం ఆంధ్ర శాసన సభ్యులు; కాంగ్రెసు, లీగు, స్వతంత్ర పక్షాలకు చెందిన వారందరు ప్రభుత్వ భవనంలో సమావేశమైనప్పుడు రాష్ట్రపతి రాష్ట్రనిర్మాణమునకు ముందు తీసుకోవలసిన చర్యలను గూర్చి శాసన సభ్యులను సంప్రదించి, యితర భాషా ప్రాంతముల వారితో ఎట్టుల సమాధాన పడవలెనో చర్చించి భవిష్యత్కార్యక్రమమును నిర్ణయించెదరు. గురువారంనాడు జరుగు కాంగ్రెసు పక్ష సమావేశంలో యితర భాషా ప్రాంతాలవారి సమ్మతికై కొనుటకు కూడ యత్నములు జరుగగలవు.

మంత్రివర్గంలో ఉత్తములకు, సమర్థులకు స్థానం

రాష్ట్రపతి డా॥ పట్టాభి అభిప్రాయం

చెన్నపట్నం, ఏప్రిల్ 19 : కాంగ్రెసుపక్షములోని సమర్థులు, ఉత్తములూ, సమరసభావముగలవారిని మంత్రివర్గములోనికి తీసుకొనవచ్చుననియు, తూర్పుపంజాబులో ఇంకనూ అట్టి యత్నము జరుగుచుండగా, చెన్నరాష్ట్రములో నాయకుడుగా ఎన్నికైననాడే సర్వవర్గ ప్రాతినిధ్యమంత్రివర్గమును స్థాపించెదనన్న ప్రథమ గౌరవము చెన్నరాష్ట్రకాంగ్రెసుపక్షనాయకునికే దక్కినదని కేరళ భవన ఆవరణలో జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశములో రాష్ట్రపతి భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు చెప్పిరి. వీరు ఢిల్లీ ఎక్స్ప్రెస్‌లో నేటిసాయంత్రం చెన్నపురికి వచ్చారు.

మంత్రివర్గ నిర్మాణమునుగూర్చి ఇటుల చెప్పిరి :

"చెన్నరాష్ట్ర ప్రధాని నాయకుడుగా ఎన్నికైన వెంటనే సర్వవర్గ మంత్రివర్గమును స్థాపించెదనని చెప్పిరి. నాయకుడుగా ఎన్నికైన వెంటనే [illegible]

[illegible]

గలు, ప్రతిభావంతులైన వ్యక్తులు వ్యక్తిగతంగా మంత్రిపదవులు యివ్వగలరని అభిజ్ఞవర్గాల వారు తెలుపుతున్నారు. డా॥ సుబ్బరాయన్ మంత్రివర్గంలోకి రాగలరనీ, ఏ కారణము వల్లనైనా నిరాకరించి [illegible]

మంత్రివర్గ విస్తరణ

రాష్ట్రపతితో ప్రధాని సమాలోచనలు

చెన్నపట్నం, ఏప్రిల్ 19: [illegible]

రాష్ట్రపతి ప్రకటన

[illegible]

రాష్ట్రపతిరాక

[illegible]

పర్యటన విశేషము

[illegible]

దేశరక్షణకు విజ్ఞానసహాయం

ప్రత్యేకసంస్థ నియామకానికి ప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 : దేశరక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే వైజ్ఞానిక పరిశోధనలకు కొనసాగించటానికి శాస్త్రజ్ఞులను ప్రోత్సహించేనిమిత్తం 20,21,22 తేదీలలో రక్షణ విషయిక వైజ్ఞానిక సమావేశమొకటి ఢిల్లీలో జరుగుతుంది. రక్షణ శాఖా కార్యక్రమాలలో వైజ్ఞానికశాస్త్ర వినియోగం నిమిత్తం శాస్త్రజ్ఞుల సమావేశం జరగటానికి మన దేశంలో ఇదే మొదటిసారి. ఈ సమావేశాన్ని భారత ప్రభుత్వరక్షణశాఖవారు ఏర్పరచారు. రక్షణశాఖకు సంబంధించిన వైజ్ఞానిక సంస్థల్లో పనిచేస్తున్న శాస్త్రజ్ఞులు ఇతర సంస్థల్లో పనిచేసే శాస్త్రజ్ఞులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

దేశరక్షణశాఖ అవసరాలను తీర్చటానికిగాను వీలైనంత త్వరలో రక్షణవిషయక వైజ్ఞానికసంస్థ నొకదానిని నెలకొల్పవలెనని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అప్పుడే రక్షణవిషయిక వైజ్ఞానికవిధాన నిర్ణయ సంఘము, ర. వై. సలహాసంఘము నెలకొల్పబడినవి. విధాన నిర్ణయ సంఘానికి రక్షణశాఖా కార్యదర్శి అధ్యక్షుడుగా ఉంటాడు. సర్వసేనాని ప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధనశాఖ అధ్యక్షుడుగానున్న డా॥ భట్నాగర్, డా॥ భభా (తాతా వైజ్ఞానిక పరిశోధన కేంద్రాధ్యక్షుడు), డా॥ కె. ఎస్. కృష్ణన్ (డైరెక్టర్, నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ) డా॥ డి.ఎస్. కొఠారి (రక్షణశాఖకు వైజ్ఞానిక సలహాదారు) ఇందులో సభ్యులు.

ర. వై. సలహా సంఘంలో భూతల నౌకా వైమానికదళాల ప్రతినిధులు, పరిశ్రమలు, సప్లయిశాఖ ప్రతినిధి, వైజ్ఞానిక పరిశోధనశాఖ ప్రతినిధి ఉంటారు.

భాషారాష్ట్రనిర్మాణం దుస్సాధ్యమట

కృపలానీ అభిప్రాయం


హైదరాబాద్, ఏప్రిల్ 19 : "భారత దేశంలో స్వచ్ఛమైన భాషారాష్ట్రాలను ఏర్పాటు చేయటం సాధ్యంకాదు. ఎందుచేతనంటే సరిహద్దు ప్రాంతాలన్నీ ద్విభాషా ప్రాంతాలుగానే ఉంటాయి" అని ఆచార్య జె. బి. కృపలానీ నేడు 'శాస్త్రీ' అతిథి మందిరం వద్ద పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

"అందుచే భాషారాష్ట్ర నిర్మాణం వల్ల ఇప్పటికే అతిక్లిష్టంగావున్న అనేక సమస్యలకు తోడుగా ఇంకొక సమస్య తయారుకాగలదు. ఇది దేశక్షేమ దృష్ట్యా మంచిది కాదు. భాషారాష్ట్ర నిర్మాణం కంటె ముందుగా పరిష్కారం చెయ్యవలసిన సమస్యలెన్నో ఉన్నాయి. వీటికి అత్యధిక ప్రాధాన్యం యివ్వాల్సి ఉంది. భాషారాష్ట్ర నిర్మాణ సూత్రాన్ని కాంగ్రెసు ఆమోదించినదనటంలో సందేహం [illegible]

[illegible]









సహకార సంఘాల చట్టసవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

ఇరిగేషన్ చెరువుల మరమ్మతు బిల్లుపై చర్చ

చెన్నపట్నం, ఏప్రిల్ 19: మదరాసు అసెంబ్లీ యీవాళ స్పీకరు శ్రీ కె. శివ షణ్ముగం పిళ్ళెగారి అధ్యక్షతను సమావేశమైనపుడు ప్రశ్నోత్తరముల అనంతరము కుమారరాజా ముత్తయ్య శెట్టిగారు మదరాసు రేవును దక్షిణదిశగా విస్తరింప చేయు ఆలోచనగూర్చి సభవారు చర్చించుటకు కార్యక్రమము ముగిసినతరువాత అరగంట వ్యవధి నివ్వాలని కోరగా అందుకు స్పీకరు అనుమతించెను.

తరువాత మజీద్ గారు లేచి క్రొత్త ప్రధాని శ్రీ కుమారస్వామి రాజాగారు పనుకటి ప్రధానివలెగాక తరుచుగా సభలోనే నుంటున్నందున వారి శాఖల విషయమై సభ్యులువేసే ప్రశ్నలకు ఆయనే యికబదులు చెప్పగలరా? యనియు, సభా నాయకత్వమును వారు తీసుకొంటారా మనియు ప్రశ్నించిరి.

మంత్రి గోపాలరెడ్డిగారు లేచి సభానాయకుడు యికమీద ఎవరై యుండేది విషయమై ప్రకటన వెలువడేవరకు తామే సభానాయకుడుగా వ్యవహరిస్తూ ఉండెదమనియు, ప్రధానికి వేయబడు ప్రశ్నలకు స్పీకరు రూలింగ్ ప్రకారం వేరే మంత్రి ఎవరైనా సమాధానమివ్వ వచ్చుననియు వున్నది కావున ఆ ప్రకారమే జరుగగలదనియు పలికిరి.

అనంతరము సభానాయకుడు శ్రీ బి. గోపాలరెడ్డిగారు మదరాసు యింట్ల అద్దెల కంట్రోలు చట్టపు సవరణ బిల్లు సెలెక్టు కమిటీ సభ్యుడుగా క్రొత్త మంత్రి శ్రీ యస్. సంజీవ రెడ్డిగారిని మదరాసు విద్యా సంస్థల ఆస్తుల రిక్విజషను బిల్లు సెలెక్టు కమిటీసంఖ్య 16 కు పెంచవలెనని ఆ కమిటీలో విద్యామంత్రి శ్రీ ఏ. బి. శెట్టిగారిని కూడా సభ్యుడుగాను చేర్చుకోవలెననియు ప్రతిపాదించగా సభవారు అమోద మొసగిరి.

పిదప స్థానిక శాఖామంత్రి శ్రీ చంద్రమౌళిగారు మదరాసు సహకార సంఘముల సవరణ బిల్లును (1949) ప్రతిపాదించ సభవారు దానిని ఆలోచనకు తీసుకొనవలెనని కోరిరి.

మైసూరు సంస్థానములోని సహకార సంస్థల విషయమై ఇవ్వబడే అవార్డులను మదరాసు రాష్ట్రమువారు అమలు పరుచుటకు ప్రస్తుతపు చట్టప్రకారము అవకాశము లేకున్నదనియు యీ యిబ్బందిని తొలగించుటకు యీ సవరణ చట్టమును ప్రభుత్వము చేయుదలచి యున్నదనియు పలికిరి.

శ్రీ వి. రాఘవయ్య, శ్రీ విశ్వనాథం, శ్రీ కే. వరదాచారిగార్లు ఈ అవార్డులను నిచ్చే అధికారము డిప్యూటీ రిజిస్ట్రారుకు గాని రిజిస్ట్రారులకు యుండకూడదనియు ఆ విధమున శాసనము సవరింపబడవలెననియు కోరిరి.

మంత్రి సమాధానము

మంత్రి చంద్రమౌళిగారు విమర్శలకు బదులు చెప్పుచూ, మైసూరు సంస్థానము సహకార సంఘములమీద యివ్వబడే అవార్డులను అమలుజరుపవీలగునట్లు చేయుటకే యీ సవరణ తెలపెట్టబడియున్నదిగాని అవార్డులు ఎవరివ్వాలనే విషయములో ఎట్టి ప్రస్తావనయును ప్రస్తుతము లేదనియు చెప్పి సభవారు బిల్లును శాసనముగా ఆమోదించవలెనని కోరిరి.

ఆ పైని స్పీకరు బిల్లును ఓటుకు పెట్ట సభవారు ఆమోదించిరి

ప్రత్తి వ్యాపార సంఖ్యల చట్టం

శ్రీ మాధవమీనసుగారు, వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్తిపంట వ్యాపారానికి సంబంధించిన సంఖ్యలను తెలిసికొనుటకు, రాష్ట్రంలో ముడిప్రత్తి నిలువ సరకు ఎంతో తెలుసుకొనుటకు అనువగు చట్టమును ప్రవేశపెట్టిరి.

1942 పరిశ్రమలసంఖ్యల చట్టం వల్ల ఫ్యాక్టరీలనుండి సంఖ్యలు తెలుసుకొనుటకు అధికారమునప్పటికీ సంగాని, జిన్నింగు ప్రెస్సింగు ఫ్యాక్టరీల వారిని బలవంతం చేసి తెలుసుకొనుటకు అధికారం లేదనియు, అందుచే యీచట్టం చేయవలసి వచ్చిందనియు చెప్పిరి. ఈ సమాచారం ప్రత్తివ్యాపారం వృద్ధి చేయుటకు వినియోగింపబడి, అతిరహస్యంగా నుంచబడునని చెప్పిరి.

ఎన్. ఎస్. వరదాచారిగారు, మిల్లు యజమానులు ప్రభుత్వంవారు నిర్ణయించిన ధరలను అనుసరించనట్లు చేయాలనియు, 6 నెలలకుసరిపడు ప్రత్తిమిల్లు యజమానులు కొంటున్నారనియు, మరో మూడు నెలలకు సరకు దొరక్క విదేశీ దిగుమతులపై నాధారపడుచున్నారనియు, కనుక ఎంత సరకు దేశంలో నుందో సరిగ తెలుసుకొనటకు యీ చట్టము అవసరమనియు, ప్రతి ఏడు యీ సంఖ్యలు తొందరగా నుంచాలని ప్రభుత్వంవారిని కోరిరి.

ఇస్మాయిలుగారు, ప్రతికూలపక్షనాయకుడు ఛట్టాన్ని బలపరచుచూ, వ్యాపారస్తులను హింసించకుండా సులభంగా సంఖ్యలు సేకరించాలని సూచించిరి.

శ్రీ తె. విశ్వనాథంగారు, మంత్రిగారు, సివిలుబోర్డుల అధికారాన్ని తొలగించే క్లాజు యీ చట్టంలో చేర్చనందుకు అభినందించిరి. ఈ చట్టం యిప్పుడే సభ్యుల కందజేసిరి కనుక, సవరణలు తాము ప్రతిపాదించ వ్యవధిలేనందున మంత్రిగారే ప్రతిపాదించాలని సూచించిరి. జిన్నింగు ఫ్యాక్టరీ "స్వంతదారుల"నుటకు బదులు, ఫ్యాక్టరీ నడిపించువారు అని మార్చినచో బాగుండుననిరి. కొందరు స్వంతదారులు ఫ్యాక్టరియంత్ర భవనము కల్గియున్నను, యితరులకు అద్దెకిచ్చియుందురు. అందుచే ఫ్యాక్టరీ నడిపించు పూచీలేని వారిపై యీ సంఖ్యల దెబ్బబాధ్యతమోపరాదనిరి. స్వంతదారులు, లేక అద్దెకు తీసుకొన్నవారు అని సవరించాలనిరి. 11వ క్లాజులో నేరం చేయనట్లు రుజువు చేసుకోకపోతే నేరం చేసినట్లేయని నిర్ణయించుటకన్న, నేరం రుజువు కానంతవరకు నిర్దోషిగానే ప్రభుత్వంవారు ఎంచడం మంచిది కనుక, 11వ సెక్షను వదిలేయాలని సూచించిరి. అనేక సవరణలు చేయవలసి యున్నవి గనుక, చట్టం సెలక్టు కమిటీకి పంపుట మంచిదనిరి. మంత్రిగారందుకు అంగీకరించిరి.

వె. రాఘవయ్యగారు తప్పు సమాచారం చెప్పకపోయినా, తెలిసిన సమాచారం చెప్పక పోయినా రూ 500 జరిమానా అన్న 7వ క్లాజు, సరిగాలేదని, తప్పుడు సమాచారం చెప్పి దొంగ వ్యాపారంలో వేలకువేలు లాభం చేసేవారు రూ 500 ను దులపంగా చెల్లిస్తారు కనుక, జైలుశిక్ష కూడ యుండాలనియు సూచించిరి.

మాధవ మీనసుగారు, వ్యాపారస్తులను హింసించ బోమనియు, చట్టం అమలు జరుపుటకు అవసరమను నిబంధనలే చేయుదుమనియు చెప్పిరి. ప్రభుత్వ ద్యోగులు యీరీతిగ సంపాదించిన భోగట్టా దుర్వినియోగం చేసినచో శిక్ష విధించెదమని చట్టంలో గలదనియు, అది ప్రత్తి వ్యాపారానికి ఎంతో అవసరమనియు తెలిపిరి. 11వ క్లాజు వదలివేసినచో చాలకష్టం కలుగుననిరి. స్వంతదారునికి బదులు లెస్సీ అని కూడ చేరుస్తామనిరి.

మాధవమీననుగారు అస్వస్థులుగా ఒక సెలక్టు కమిటీ నియమించి దానికి యీ చట్టం విచారణకు పంపించాలను విశ్వనాథంగారి ప్రతిపాదన అంగీకరించబడెను. సభ ఫలహారములకు లేచెను.

ఇరిగేషను చెరువుల (మరమ్మతు) బిల్లు

మదరాసు అసెంబ్లీ మధ్యాహ్నం సమావేశమైనప్పుడు ఇరిగేషను చెర్వుల మరమ్మతు బిల్లు సెలెక్టుకమిటీ నివేదికను పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలం గారు ప్రవేశపెట్టిరి.

ఈ బిల్లుయొక్క అవసరమును గురించి మాట్లాడుచు చెర్వులక్రింద ఆయకట్టు పెరిగినను చెర్వుల క్రింది నీటి సరఫరా తగినంతగ అభివృద్ధి కాలేదు. మెట్టజిల్లాలలో ఇటువంటి చెర్వులుఅనేకములున్నవి. వీనిని మరమ్మతు చేయుట ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యమని మంత్రిగారు చెప్పిరి.

శ్రీ వైద్యనాథయ్యర్ మాట్లాడుచు అనేక చెర్వులు దిబ్బవేసి పోయి చెర్వుల క్రింద వ్యవసాయమే పోయినది. ఆహార కొరవ దృష్ట్యా చెర్వుల మరమ్మతుకు ఇటువంటి బిల్లు అవసరమని అనిరి. చెర్వుల మరమ్మతు వలనకొంత మంది భూములు మునిగిపోవచ్చును. చెర్వుల కట్టలు పెంచుటవలన ఇతరుల భూములకు నష్టము కలుగవచ్చును. ఇటువంటినష్టములకు పరిహారము ఇచ్చుటగురించి ప్రభుత్వము పరిశీలించవలెను. ప్రయివేటు చెర్వులను మరమ్మతు చేయవలసినదిగ ప్రభుత్వం కోరినప్పుడు మరమ్మతు ఖర్చులను ప్రభుత్వము భరించవలెను. ఇందుకు అనుగుణ్యముగ క్లాజు (2)ను సవరించవలెను. చెర్వుల మరమ్మతువలన సాగుకునీరు నష్టమై తీసివేయబడినప్పుడు కలుగు నష్టమునకు గూడ పరిహారము ఇవ్వవలెను. పరిహారము ఎవరు చెల్లించునను విషయమును స్పష్టము చేయవలెను. కొంత మందికి ఉపకారముచేయు అదుర్దాలో మరికొంత మంది హక్కులకు, ప్రయోజనములకు నష్టము కలుగకూడదు. ప్రభుత్వము ఏ పని చేసినా కాకులను కొట్టి గద్దలకు వేయు విధానముగ వుండకూడదని అన్నారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి చెర్వుల మరమ్మతుల బిల్లు క్లాజు (4) రాష్ట్ర ప్రభుత్వము పరిహారము చెల్లించవలెనను సవరణను క్లాజు (5) (2) (డి) కి చేర్చవలసిన సవరణను అంగీకరించితిమని చెప్పిరి.

శ్రీ యం. జి. నటేశ శెట్టి మాట్లాడుచు క్లాజు (2) నుంచి రైతులను చెర్వు లను మినహాయించ వలెననిరి.

ఇస్మాయిల్ సాహెబ్ తరువాత శ్రీ విశ్వనాథముగారు మాట్లాడుచు మొదట్లో ప్రభుత్వము సదుద్దేశ్యముతో ప్రతిపని ప్రారంభించుననిరి. కాని ఫలితము నిరంకుశముగ మారుచున్నది. వ్యవసాయాభివృద్ధికిగాను చెర్వుల మరమ్మతులను తలపెట్టుట మంచిపని అని చెప్పక తప్పదు. మన దేశములో ఎవరుముందు నీరు తెచ్చుకొనుటకు ప్రయత్నించునో వానిదే సర్వాధికారములు. ఎవరికి కాదనుటకు అధికారము లేదు, చెర్వుల క్రిందనాసులో సౌకర్యము తీసుకొను నప్పుడు సమగ్రముగ పరిశీలన చేయవలసి యున్నది. చెర్వుల కట్టలను పెంచునప్పుడు ఆ చెర్వుల క్రింద వుండు ఇతర చెర్వులకు కలుగు ఫలితములను గమనించవలెను. వ్యక్తుల అధికారములకు భంగము కలుగునట్లు శాసనముల ముసాయిదా వుండకూడదు న్యాయవిరుద్ధమైటువంటి ఇటువంటి శాసనములకు మంత్రి భాగస్వామి కాకూడదని నా సలహా. ప్రస్తుతమువున్న నీటి సప్లయికి భంగం కలుగకుండా ఇంజనీరు రాజకీయ వేత్తల చెప్పచేతలలో ఉంటారు. వారికి అంత స్వేచ్ఛ స్వాతంత్ర్యము ఇవ్వరాదు. చెర్వుల మరమ్మతులు చేయవలెను అను సవరణను చేర్చవలెను. క్లాజు 4 (1) ను తీసివేయవలెను. ఈ సవరణలను మంత్రిగారు ఆమోదించిన ఈ శాసనమువలన కొంతవరకు ప్రయోజనకరముగ వుండును అని అన్నారు.

హమీద్ ఖాన్ గారు ప్రభుత్వము చెర్వులకు మరమ్మతు చేయుట తమ కర్తవ్యమును నిర్వర్తించుటయే అగుననియు, అందుకు వారిని అభినందించవలసిన అవసరము లేదనిరి, విశ్వనాథముగారు చెప్పిన సూక్ష్మములను గమనించవలెననిరి.

ఎన్. ఎస్. వరదాచారి గారు మంత్రిగారు యుక్తమైన సవరణల నామోదించుట న్యాయమనిరి. ఇబ్రహీంగారు బిల్లు అవసరమే లేదనిరి. చెర్వుల మరమ్మతుకు క్రొత్తబిల్లు ఎందుకు అనిరి.

శ్రీ ఆర్. రాఘవమీనన్ శ్రీమతి లక్ష్మణమ్మాళ్ శ్రీ కే. వరదాచారి గార్లు అధికాహారోత్పత్తికిదోహద మొనరుట కిట్టి బిల్లుచాలా అవసరమనిరి. శ్రీ కోసల్రాం గారు బిల్లును బలపరచిరి.

శ్రీ బద్వేలూడి వెంకటనారాయణ రెడ్డి గారు యీబిల్లు అధికాహారోత్పత్తికి రాష్ట్ర క్షేమానికి ఉపకరించ కల్గునని ఆశిస్తున్నారనిరి.

శ్రీ వి. రాఘవయ్యగారు ఏ ఏ జమీందారీలలో చెర్వులమరమ్మతు అత్యవసరముగా జరుగవలసియున్నదో అట్టి జమీలను ప్రభుత్వము వశముచేసికొన్నట్లు ప్రకటించేసి పనులు జరిపే ఏర్పాటుచేయవలెననిరి.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారుకూడా బిల్లును బలపరచిరి.

మంత్రి జవాబు

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారు విమర్శలకు బదులు చెప్పుచూ యీ చెరువుల మరమ్మతు విషయములో కొందరికి హక్కులు యుండినంగున పెనుకటి ప్రభుత్వాలు యీ విషయమై సంబంధం కలుగజేసుకొనలేదనియు అట్టిహక్కులనులేకుండా చేయుటకే యిప్పుడీబిల్లు తేబడియున్నదనియు నుడివిరి.

చెరువులకు అవసరమైనప్పుడెల్లా మరమతు చేయు పనులు సాగించుటకు యీ బిల్లు ముఖ్యముగా తేచుచున్నదనియు అనేక చెరువులు పూడుకొనిపోయి నీరు ఎండిపోవుట జరుగుచున్నదనియు అట్టి చెరువులు బాగుచేయుటయును చాలా అవసరమనియు పలికిరి. ప్రభుత్వానికి రాష్ట్రంలో రయితారీ ప్రాంతాలలోను జమీందారీలలోను దాదాపు 23 వేల తటాకములు యున్నవనియు యివిగాక ప్రైవేటు చెరువులు కూడా నుంటున్నవనియు, వీటిలో ఏవైనా పాడైయున్నట్టయితే వాటి మరమ్మతుకు యీ బిల్లు ఉపకరించునని చెప్పిరి

ఆ పైని బిల్లును సభవారు క్లాజువారీగా ఆలోచనకు తీసుకొని కొన్ని క్లాజులు ఆమోదించిన మీదట సాయంత్రం 5 గంటలవుడు బిల్లు మిగతా చర్చ వాయిదా పడెను.

ధర్మప్రచార శిక్షణాలయం

విజయవాడ; ఏప్రిల్ 17: శ్రీ సనాతన ధార్మిక యువజనసంఘం వారిచే ధర్మప్రచార శిక్షణాలయ ద్వితీయ సమావేశము మంగళగిరిలో మే నెల రెండవ వారంనుండి ఒక నెలరోజులు జరుపబడును. అందులో చేరగోరువారు యీ నెల 25 లోగా దరఖాస్తులు పంపవలెను. అభ్యర్థులకు ఉచితంగా భోజనవసతి కల్పించబడును, అని చ. రామలింగశాస్త్రి వ్రాశారు.

రక్షణశాస్త్ర మహాసభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: కేంద్ర ప్రభుత్వ రక్షణశాఖ యాజమాన్యాన యీ నెల 20 నుంచి 22 వరకు యిక్కడ రక్షణశాస్త్ర మహాసభ ఒకటి జరుగును. దేశంలోని శాస్త్రవేత్తలు దీనికి హాజరయ్యెదరు. రక్షణ సమస్యలకు సంబంధించిన కౌన్సిలు వినుతులు ఉపన్యాసాలు జరుపును.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty St. Madras.